TIMES OF VARTHA (03-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/4/2024 6:05 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ బుధవారం, 04 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 119 పేజీలు 09 వెల : 6/-


## రాష్ట్రంలో మతకల్లోలాలు పెరిగాయి

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో మతకల్లోలాలు పెరిగాయని, ప్రజల ప్రశాంత జీవనానికి విఘాతం కలుగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో లౌకికత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా బీజేపీ ప్రోత్సహిస్తున్న విద్వేశానికి అడ్డుకట్ట వేయాలన్నారు. తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు సాల్మాన్‌రాజ్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సంఘాల నేతలతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నించే శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లౌకిక వ్యతిరేకశక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ నే ఉంటామని చెప్పారు. ఆ తర్వాత గంగపుత్ర సంఘం నేతలు కవితను కలిశారు.

## విజయవంతంగా కొనసాగుతున్న విజయోత్సవాలు

7లో..

## భవనాల అనుమతులకు ఇక బిల్డ్ నౌ

**అందుబాటులోకి కొత్త ఆన్‌లైన్ విధానం**

**ఇంటి నుంచే వేగంగా అనుమతులు : ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో తెలంగాణ ప్రభుత్వం కొత్త ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకే ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు తెలిపారు. "లీజింగ్ మార్కెట్ శరవేగంగా పెరుగుతోంది. రాష్ట్రంలో లేఔట్ పర్మిషన్లు దాదాపు 22 శాతం పెరిగాయి.

అనుమతులను వారాల నుంచి నిమిషాల వ్యవధికి తగ్గించడానికి బిల్డ్ నౌ విధానాన్ని ప్రవేశ పెడుతున్నాం. ఇది భవన నిర్మాణానికి అవసరమైన సమాచారాన్ని, అనుమతులను, వివరాలను వేగంగా అందిస్తుంది. టెక్నాలజీ ద్వారా ప్రజలు తమ భవన నిర్మాణానికి ముందే అగ్మెంటెడ్ విసువలైజేషన్ ద్వారా చూడవచ్చు. పెద్ద పెద్ద భవనాలు, ఫ్లాట్లను త్రీడీలో వీక్షించే అవకాశం ఉంది. ఇంగ్లీష్ తెలుగు, ఉర్దూ, భాషల్లో బిల్డ్ నౌ టెక్నాలజీ సేవలు అందుబాటులో ఉంటాయి. ఇదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలను అమలు చేస్తున్నాం. ప్రజలకిచ్చిన హామీలను ఒక్కోటి నెరవేరుస్తున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు. మల్టీ నేషనల్ కంపెనీలు, గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌కు పెద్ద సంఖ్యలో వస్తున్నాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే హైదరాబాద్ మొదటి స్థానంలో

మిగతా 4లో..



**కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి**

**ఎవరు అడ్డుపడినా మూసీ పునరుజ్జీవం ఆగదు**

**పదేండ్లలో బీఆర్ఎస్ నగరాన్ని మురికి కూపంగా మార్చింది**

**రూ.5827 కోట్లతో అభివృద్ధి పనులు**

**న్యూయార్క్‌తో సమానంగా ఫ్యూచర్ సిటీ**

**హైదరాబాద్ రైజింగ్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

## హైదరాబాద్ అభివృద్ధికి బీజేపీ అడ్డు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"హైదరాబాద్ నగరాభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటోంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. మూసీ ప్రాజెక్టును వద్దంటున్న ఆయన కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నగరాన్ని మురికి కూపంగా మార్చింది. ఢిల్లీ నగరం పూర్తిగా కాలుష్యమయమైంది. ముంబై, చెన్నైలో వరదలు వస్తే నివసించలేని పరిస్థితి. బెంగుళూరులో గంటలకొద్దీ ట్రాఫిక్ కష్టాలు. కలకత్తాలో ఉన్నన్ని సమస్యలు ఎక్కడా లేవు. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు సమస్యల వలయంగా మారాయి. హైదరాబాద్ వాటి సరసన చేరకూడదనే దూర దృష్టితోనే మూసీ సుందరీకరణను చేపట్టాం. ఎవరడ్డుకున్నా ఈ ప్రాజెక్ట్ ఆగదు" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం చేయకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెట్రో, రీజినల్ రింగ్ రోడ్డుకు రూ.70 వేల కోట్లు అవసరం అవుతాయనీ, ఈ రెండు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. గుజరాత్‌కు మోడీ నిధులు తీసుకెళ్తుంటే రాష్ట్రానికి ఎందుకు నిధులు తేవడం లేదని ప్రశ్నించారు. "నితిన్ గడ్కరీ దగ్గర మన ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయినిధులు తెస్తాం గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి జవాబు చెప్పాలి" అని డిమాండ్ చేశారు. "గత సీఎం అబద్ధాలతో గడిపేశారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. కాలుష్యం పెరిగిపోయింది. ఆరు నెలలు నేను ఊరుకుంటా. మీరేం చేస్తారో చెప్పండి. మాకు ఎలాంటి బేషజాలు లేవు. బీఆర్ఎస్, బీజేపీకి నేను ఈ వేదిక నుంచి పిలుపునిస్తున్నా. మీ పాలసీ డాక్యుమెంట్లు తీసుకురండి. సహేతుకమైతే నూటికి నూరు శాతం మీ ప్రతిపాదనతో ముందుకెళతాం. మీరిద్దరూ గూడుపుఠానితో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి చర్యలు ఆపండి" అని సీఎం హితవు పలికారు. "హైదరాబాద్‌ను ప్రపంచ నగరాల సరసన నిలిపేందుకు ప్రణాళికతో ముందుకు పోతున్నాం. నగరంలో ఐటీ అభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ. నగరంలో తాగు నీటి సమస్యను పరిష్కరించాలని కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలను తీసుకొచ్చాం. మా పార్టీ ముందుచూపుతో వ్యవహరించడంతోనే హైదరాబాద్ నగరంలో తాగు నీటి సమస్య పరిష్కారమైంది. నగరానికి మెట్రోను తీసుకొచ్చేందుకు ఆనాడు కేంద్రమంత్రిగా జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారు. మేం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించాం. గతంలో మా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతోనే ఇప్పుడు పెట్టుబడులు వస్తున్నాయి. రూ.35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించబోతున్నాం. వాటికి అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మించి నగరాన్ని మరింత అభివృద్ధి చేయనున్నాం. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్లో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. 40 నుంచి 50వేల ఎకరాల్లో అంతర్జాతీయ నగరాలైన న్యూయార్క్, టోక్యోల తరహాలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. 10 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేసేలా వాటర్ హార్వెస్టింగ్ బావులను నిర్మిస్తున్నాం. మా ప్రభుత్వ హయాంలో స్థిరాస్తి వ్యాపారం 29 శాతం పెరిగింది. అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చుతోంది" అని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ నగరాలకు ధీటుగా జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకించాలని కోరారు.

### హైదరాబాద్ అబివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం..

"హైదరాబాద్ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నాం. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సబ్‌కమిటీలో సభ్యులుగా ఉంటారు. మాది ప్రజా ప్రభుత్వం. ప్రతిపక్షాల సలహాలు స్వీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ ఉపసంఘానికి ప్రతిపాదనలు, సూచనలు ఇవ్వాలి. మేధావులు కూడా అభివృద్ధికి ప్రతిపాదనలు చేయాలి. సహేతుకంగా ఉంటే అమలు చేస్తాం. గోదావరి జలాలు మూసీలో పారాలి. మాపై కోపంతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను శిక్షించొద్దు. ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటామంటే అంగీకరించం. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఎలా ఆపాలో మాకు తెలుసు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే బాధ్యత మేం తీసుకున్నాం. అందరూ సహకరించాలి" అని సీఎం ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవెలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రూ.5827 కోట్ల వివిధ అభివృద్ధి పనులను ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

## హైడ్రాకు రూ.50కోట్లు మంజూరు

- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడాను మరింత బలోపేతం చేసేందుకు రూ. 50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలోనూ రూ. 50 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు జారీచేసిన ప్రభుత్వం ఇప్పుడు నిధులను విడుదల చేసిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని చెరువులు, పార్కులు, రోడ్లు, ప్రభుత్వ స్థలాలు పరిరక్షణకు ప్రత్యేకంగా ఏర్పడిన హైడ్రాకు పూర్తిస్థాయిలో సిబ్బంది, వాహనాలు, కార్యాలయాలు లేవు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 50 కోట్ల నిధులతో వాటిని అందుబాటులోకి తీసుకురానున్నట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 202425 వార్షిక బడ్జెట్‌లో హైడ్రాకు రూ. 200 కోట్లు కేటాయించిన ప్రభుత్వం గత రెండు మాసాల క్రితం కూడా హైడ్రాకు రూ. 50 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు జారీచేసింది. ఇప్పుడు మరోమారు నిధులు మంజూరు చేయడంతో ఇప్పటి వరకు రూ. 100 కోట్లు హైడ్రాకు ప్రభుత్వం నుంచి మంజూరుకు పరిపాలనా అనుమతులు వచ్చినట్టు అధికారులు పేర్కొంటున్నారు. అయితే, తార్నాక, నానక్‌రాంగూడలో రీజినల్ కార్యాలయాలు, బేగంపేట్ పైగా ప్యాలేస్‌లో ప్రధాన కార్యాయలం ఏర్పాటు చేయాలనే యోచనలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉన్నారు. బుద్ధభవన్‌లో హైడ్రా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగులకు ప్రత్యేకంగా వాహనాలు సమకూర్చే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇటీవల కూల్చివేతలు, వాటికి వినియోగించిన వాహనాలకు అద్దెలు కూడా చెల్లించడం జరుగుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

## హరీశ్‌రావుపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, రిటైర్డ్ డిసిపి రాధాకిషన్ రావుపై పంజాగుట్ట పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. తన ఫోన్ ట్యాప్ చేశారని కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేయడంతో పంజాగుట్ట పోలీసులు హరీష్ రావు, రాధాకిషన్ రావుపై 120(బి), 386,409,506, రెడ్ విత్ 34, ఐటియాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. తన ఫోన్ ట్యాప్ అయిందని చక్రధర్ గౌడ్ గతంలో జూబ్లీహిల్స్ ఎసిపి, డిజిపికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే కొద్దిరోజుల క్రితం జూబ్లీహిల్స్ ఎసిపి చక్రధర్ గౌడ్‌ను విచారణకు పిలిచి ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధారాలు ఉంటే వెంటనే సమర్పించాలని చెప్పారు. సిద్ధిపేటలో రాజకీయంగా తనకు అడ్డు వస్తున్నానని హరీష్ రావు టాస్క్‌ఫోర్స్ అప్పటి డిసిపి రాధాకిషన్‌రావుతో కలిసి తన ఫోన్, భార్య, డ్రైవర్, బంధువుల ఫోన్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని, అరెస్టు చేసి టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు ముందుకు తీసుకుని వెళ్లారని తెలిపారు. తర్వాత బెయిల్‌పై బయటికి వచ్చిన తర్వాత నుంచి తనకు బెదిరింపు మెసేజ్‌లు వస్తున్నాయని పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుపై గతంలో పోలీసులు రెండుసార్లు విచారణ చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాంతాచారి వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమర వీరుడు "కాసోజు శ్రీకాంతచారి" వర్ధంతి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం పార్టీ జిల్లా కార్యాలయ ఎల్లమ్మ గుట్టలో ఆయన చిత్ర పటానికి మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యప్రకష్, తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, మీసాల శంకర్, విజయ్ కుమార్, కృష్ణ, అనిల్, భూపతి, సాదిక్ తదితరులు కలిసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరమ్మత్తులు చేసి వెంటనే పంపిణీ చేయాలి

### రాజీవ్ గృహకల్పలో సౌకర్యాలు పెంచాలి

### సిపిఎం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని నాగారంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను మరమ్మత్తులు చేయించి అర్హులైన వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకత్వంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, రాజీవ్ గృహకల్ప సముదాయాలను పరిశీలించిన అనంతరం అక్కడ నెలకొన్న సమస్యల పైన అదనపు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు మాట్లాడుతూ.గత ఐదు సంవత్సరాల క్రితం నాగారంలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో తలుపులు,కిటికీలు,దర్వాజాలు,కరెంటు వైర్లు పూర్తిగా దొంగలించిపోయి ఫ్లోరింగు,గోడలు ధ్వంసం చేయడం జరిగిందని,కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన

ప్రభుత్వం వాటిని పేదలకు పంచడానికి మనసు అంగీకరించక పోవడంతో తిరిగి వాటిని పునరుద్ధరించడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసే పరిస్థితి వచ్చిందని ఆయన విమర్శించారు.జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ పక్కన, అంకాపూర్, రుద్రూర్, బోధన్ తదితర ప్రాంతాల్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 70% పైగా పూర్తయినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా తగినన్ని నిధులు కేటాయించకపోవడంతో అర్ధాంతరంగా విలిచిపోయి పేకాటరాయులకు, తాగుబోతులకు, వ్యభిచారులకు అడ్డాలుగా మారాయని, ప్రభుత్వం సరైన నిఘా లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నిర్మించటం వలన అవి కూడా శిథిలావస్థకు చేరాయని ఆయన అన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పంపిణీ చేసిన రాజీవ్ గృహకల్ప సముదాయాలు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో వాటిని కేటాయించిన లబ్ధిదారులు నివాసం లేకపోవడంతో అవి కొంతమంది అనరోలు వాటిని ఆక్రమించుకోవడంతో పాటు అనేకం శిథిలావస్థకు చేరాయని, వాటి పునరుద్ధరణకు కావలసిన సౌకర్యాలను పెంచటానికి ప్రభుత్వం చర్యలు తీసుకొని నివాసయోగ్యంగా మార్చి అర్హులైన వారికి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో అసాంఘిక కార్యక్రమాలకు ఉపయోగపడతాయి తప్ప ప్రజలు వాటిని వినియోగించే పరిస్థితి ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, కమిటీ సభ్యులు విగ్నేష్, పార్టీ కార్యకర్తలు కటారి రాములు,శ్రీనివాస్,పద్మ,దినేష్,సుచిత్ పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పనిచేయాలి

### పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు

### బాటలు వేసే విధంగా విద్య ఉండాలి

### సమయపాలన పాటించని లెక్చరర్లు, సిబ్బందిపై తగిన చర్యలు తప్పవు

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ప్రిన్సిపల్ అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ప్రతి రోజు విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ, దృష్టిని కొనసాగించాలని అన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వస్తున్న పేద, బడుగు, బలహీన విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేసే విధంగా విద్యను అందించాలని అన్నారు. కళాశాల పరిసరాలను తనిఖీ చేసి ఆవరణ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలను పెంచి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.2024 - 25 విద్యా సంవత్సరం కు రానున్న వార్షిక పరీక్షలకు అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి మంచి ఉత్తీర్ణత ఫలితాలను సాధించాలని ఆదేశించారు. రాబోయే ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు వెనుకబడిన బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులతో పాటు, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు. కళాశాలలో లైబ్రరీ, సైన్స్ లాబ్ ల నిర్వహణ కోసం నిధులు సమకూర్చడం జరుగుతుందని అన్నారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. సమయపాలన పాటించని అధ్యాపకులు, సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ కౌసర్ పాషా, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు సరస్వతీరాజ్ హరిదా పురస్కారాల ప్రదానోత్సవం

### జిల్లాకు ప్రముఖ సాహితీవేత్తల రాక

### వివరాలు వెల్లడించిన సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

హరిదా రచయితల సంఘం 6వ మహాసభ సందర్భంగా నవ్య భారతి గ్లోబల్ స్కూల్ లో ఈనెల 4 సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న సరస్వతీరాజ్ హరిదా సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్తలు రానున్నారన్నట్లు సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమానికి కీలకవక్తగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వర శంకరం హాజరవుతున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి రాజ్ హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని ప్రసిద్ధ కవి విమర్శకులు, తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పర్సనల్ సెక్రెటరీ డాక్టర్ ఏనుగు నరసింహ రెడ్డికి ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఈ పురస్కారాన్ని డాక్టర్ సామల సదాశివ, ఆచార్య ఎన్ గోపి, డాక్టర్ నందిని సిధారెడ్డి, డాక్టర్ నాళేశ్వరం శంకరం, ఇందూరు అన్నమయ్య, వీ. నరసింహా రెడ్డి ఈ అవార్డులను స్వీకరించారని ఆయన చెప్పారు. 2024 సంవత్సరానికి గాను జిల్లాస్థాయి సరస్వతి రాజ్ సాహిత్య పురస్కారాలను సాహిత్య రంగంలో విశేష సేవ చేస్తున్న మల్లవరపు చిన్నయ్య, డాక్టర్ పి. లక్ష్మణ్, అన్యం పద్మజా రెడ్డి, కామినేని రేణుక, మఠం సుజాతలకు ప్రదానం చేస్తున్నామని ఆయన వివరించారు. పురస్కార

ప్రదాతగా నవ్య భారతి గ్లోబల్ విద్యాసంస్థల అధినేత క్యాతం సంతోష్ కుమార్, ప్రత్యేక అతిథిగా తెలంగాణ భాషలో తొలి కావ్యకర్త పంచ రెడ్డి లక్ష్మణ్ పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా దారం గంగాధర్ రాసిన సమాంతర రేఖలు కథా సంపుటిని ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు ఇందూరు అన్నమయ్య వి. నరసింహా రెడ్డి, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ గంట్యాల ప్రసాద్, డాక్టర్ మత్తుకూరి సాయిబాబు, డాక్టర్ వెంకన్న జ్యోతి, కంకణాల రాజేశ్వర్, గుప్త ప్రసాద్,సాహితీ ప్రముఖులు పాల్గొంటారని ఆయన వివరించారు.ఈ మహాసభలలో జిల్లా సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, తొగర్ల సురేష్, నాగనాథ్ ధామస్కర్, పి. మధు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ జరిపారు. మున్సిపల్ చైర్మన్ పద్మావతి శరత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సుదర్శన్ రెడ్డి సూచనలతో బోధన్ పట్టణంలో డిసెంబర్ 1నుండి 9వరకు ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శానిటేషన్ సిబ్బంది చే ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ కిట్ లను అందించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ,పట్టణ సీఐ వెంకట్ నారాయణ,మున్సిపల్ ఏఈ శ్రీనివాస్,కౌన్సిలర్లు శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, అబ్దుల్లా, మున్సిపల్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## 9 సంవత్సరాల బకాయి వేతనాలు చెల్లించాలి

### బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

9 సంవత్సరాల బకాయి వేతనాలను ఇప్పించే విదంగా చూడాలని నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు అధ్యయన కమిటీ సభ్యులను కోరారు. మంగళవారం హైదరాబాద్ నగరంలోని ప్రజా భవన్‌లో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ అధ్యయన కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, ప్రజా భవన్ అర్జీ ఇంచార్జీ ఐఏఎస్ అధికారి దివ్య లను మర్యాద పూర్వకంగా కలిశారు.కార్మికుల బకాయి వేతనాలను చెల్లించాలని, కార్మికుల కష్టాలను విన్నవించారు.9 తొమ్మిది సంవత్సరాల వేతనాలు ఇప్పించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన చిన్నారెడ్డి,ఐఏఎస్ అధికారి దివ్యలు తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని కార్మికులు తెలిపారు. మేము చాలా ఇబ్బందుల్లో ఉన్నామని, ఆర్థికంగా చితికి పోయి ఏమి చెయ్యాలో అర్థం కావట్లేదని అధికారుల ముందు వాపోయారు.కార్మికుల పిల్లల చదువులు,పెళ్లిలు ఆగిపోయాయని తినడానికి తిండి లేక కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్య క్రమంలో నాయకులు సీఐటీయూ నాయకులు కుమారస్వామి,ఉపేందర్,పోల్కా స్వామి, నర్సిం హులు గౌడ్,దాసు,రాజయ్య,మెదక్ ఫ్యాక్టరే కార్మికులు జాకబ్,శేంబు ప్రసాద్ పాల్గొన్నారు.

## స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ కు విద్యార్థి సంఘాల వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ యూనివర్సిటీలు ఎల్.ఎల్.బి, ఇతర పీజీ కోర్సులకు సంబంధించిన మిగిలిన సీట్లను భర్తీ చేయాలని, యూనివర్సిటీ స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యా మండలి చైర్మన్ కు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.., తెలంగాణ యూనివర్సిటీలో ప్రతి సంవత్సరం ఎల్.ఎల్.బి, ఇతర కోర్సులకు సంబంధించిన సీట్లు మిగిలిపోవడం, విద్యార్థులకు కేటాయించకపోవడం దారుణమన్నారు. తద్వారా పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని తెలిపారు. ప్రైవేటు కళాశాలలకు అనుమతులు ఇచ్చినారని, తెలంగాణ యూనివర్సిటీకి ఎందుకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించుకునే అవకాశం ఎందుకు ఇవ్వలేరని అడిగారన్నారు. అదేవిధంగా బీ.ఎడ్. చదువుతున్న విద్యార్థులకు, యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి సౌకర్యం కల్పించాల్సిందిగా కోరినారన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ ఎల్ ఎల్ బీ కోర్స్ ప్రవేశపెట్టాలన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ స్పందిస్తూ, యూనివర్సిటీలో మిగిలిన సీట్ల భర్తీకై అవకాశం ఇస్తారని, హాస్టల్ వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పుప్పాల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, టీజీవిపి జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కల్యాణ్, టీ యూ వి యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు ఇవ్వాలి

### తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

### ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆశా వర్కర్లకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారి రాజశ్రీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా డిసెంబర్ లో లెప్రసీ సర్వే చేయాలని ఆశలకు జిల్లా అధికారులు వెంటనే లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్లు కూడా ప్రారంభించారని, ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆపాలని, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతనే కొత్త సర్వేలు చేయించాలని ఆమె అన్నారు. రాష్ట్రంలో 2021, 2022, 2023 మూడు సంవత్సరాల పెండింగ్ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశలకు చెల్లించలేదన్నారు. ఈ అంశం పైన కమిషనర్ ఆఫీసులో సంబంధిత అధికారులను యూనియన్ ఆధ్వర్యంలో కలిసినప్పుడు రెండు సంవత్సరాల సర్వే డబ్బులు మేము రిలీజ్ చేసి చాలా కాలం అయిందని, సర్వే అన్న ముందే ఈ బడ్జెట్ మేము రిలీజ్ చేస్తున్నాము ని అధికారులు చెప్పడం, వచ్చిన డబ్బులు జిల్లాలో ఎక్కడికి పోతున్నాయని ఆమె ప్రశ్నించారు. డబ్బులు రాక ఆశలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వ మోసం చేస్తుందని, ఇప్పుడు మళ్లీ కొత్తగా ఇంటింటి సర్వే చేయాలని, అధికారులు ఒత్తిడి చేయడం ఎంతవరకు న్యాయము అని ఆమె ప్రశ్నించారు. గతంలో కరోనా సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ఆశలు ప్రాణాలకు తెగించి పనిచేస్తే 16 నెలల కరోనా రిస్క్అలవెన్స్ చెల్లించకుండా వచ్చిన డబ్బులను అధికారులు పక్కదారి పట్టించారని అమే అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఆశాల పరిస్థితి ఉందని కష్టమేమో బారెడు జీతమేమో మూరెడు అన్న చందంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పెండింగ్లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని లేదంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18000లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, వారసత్వం కొనసాగించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేణుక, రాదా, పుష్ప, సరిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## 13మంది పేకాట రాయుళ్ల అరెస్టు..

### 59వేల 4వందల రూపాయలు స్వాధీనం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామంలో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి 13 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 59వేల 4వందల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా జోష్నా బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ రీజినల్ మేనేజర్‌గా టి.జోష్నా బాధ్యతలు స్వీకరించారు.నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా పనిచేసిన జానీ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జోష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ డిపో మేనేజర్లు రీజినల్ మేనేజర్ జోష్నాకు ఫ్లవర్ బొకే అందజేసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ. రీజినల్

మేనేజర్ (ఏం) శంకర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఓ) ఎన్. సరస్వతి, డిపో మేనేజర్లు ఆనంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని మర్యాద పూర్వకంగా కలిశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బోధన్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 15 లక్షలతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు. రూ. 66 లక్షలతో చేపట్టనున్న బోధన్ మండల ప్రజా పరిషత్ నూతన భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయం కోసం బెల్లాల్ గ్రామ సమీపంలోని మధుమలంచా డిగ్రీ కళాశాల వద్ద స్థలాన్ని,శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు. బోధన్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డీసీహెచ్ఎస్ శ్రీనివాస్ ప్రసాద్, ఇతర వైద్యాధికారులతో సమావేశమై, వైద్యుల ఖాళీలు, మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. ఖాళీగా ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్సుల పోస్టులను వెంటనే భర్తీ అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్య,వైద్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని

ఆరోపించారు. బోధన్ మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి 4కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.విద్యా, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యంగ్ ఇండియాలో భాగంగా మంజూరు అయిన పాఠశాలల నిర్మాణానికి 25 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ నర్సింగ్ కాలేజీని మంజూరు చేయించామని, జిల్లా ఆసుపత్రిలో నూతన గదులు నిర్మించామని అన్నారు. ప్రజలకు సేవలు అందించే అధికారులకు కూడా సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో బోధన్ ఎంపీడీఓ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ చైర్ పర్సన్ పద్మాశరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య దాము, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎమ్మార్వో విట్టల్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వార్తా పత్రికల సమస్యల పరిష్కరించాలి

**జీవో నెంబర్ 96 ప్రకారం అక్రిడిటేషన్ జారీ చేయాలి**

**ఉపాధి సమస్యలు పరిష్కరించేలా ప్రకటనలు జారీ చేయాలి**

**గత ప్రభుత్వ ముఖ్యమంత్రి జర్నలిస్టుల డిమాండ్లను పట్టించుకోలేదు**

**జీవో నెంబర్ 239 కొట్టివేసి కొత్త జీవోను తయారు చేయాలి**

**మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని వినతిలో జర్నలిస్టు రవూఫ్ అజ్మీ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ భాషల్లో ప్రచురితమైన చిన్న వార్తాపత్రికల సమస్యల పరిష్కారం కోసం సీనియర్ జర్నలిస్టు రవూఫ్ అజ్మీ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి మెమోరాండం అందించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు వేల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికలు అనాగరికంగా పత్రికలను ప్రచురిస్తున్నాయని, గతంలో వై. రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ హయాంలో జీఓ నెం.96 ప్రకారం జారీ చేసిన విధంగానే ఇలాంటి పత్రికలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసి ఉపాధి సమస్యలు పరిష్కరించేలా ప్రకటనలు జారీ చేయాలని గత టీఆర్ ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ జీఓ నంబర్ 96ను రద్దు చేస్తూ కొత్త జీఓ నంబర్ 239 జారీ చేస్తూనే నాలుగు పత్రికలను వర్గీకరించి తీవ్ర స్థాయిలో దండుకున్న సంగతి తెలిసిందేనాన్నారు. జిఒ నెంబర్ 239ని రద్దు చేసి న్యాయం చేయాలని, గత పదేళ్లుగా వివిధ జర్నలిస్టు సంఘాలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరినప్పటికీ జర్నలిస్టుల డిమాండ్లను పట్టించుకోలేదన్నారు. అయితే, గత ప్రభుత్వమే అధికారం నుంచి గల్లంతైందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల సంఘాలు తమ సమస్యలను ఆయన ముందు ఉంచాయన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి ప్రజాసంబంధాలు, సమాచార శాఖ డైరెక్టర్ పర్యవేక్షణలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ఈ కమిటీలో కె. శ్రీనివాస్ రెడ్డిని సభ్యుడిగా నామినేట్ చేస్తూ జిఒ నెం.239ని కొట్టివేసి కొత్త జిఒ తయారు చేయాలని కోరారు. కావున కొత్త జీఓలో చిన్న పత్రికల డిమాండ్లను గుర్తించి వారికి న్యాయం చేసి అక్రిడిటేషన్ కార్డుల జారీతో పాటు ప్రకటనలు కూడా జారీ చేసి ఆర్థికంగా ఆదుకునేలా చూడాలని చిన్న పత్రికల సంపాదకులు భావిస్తున్నారన్నారు. మీడియా అకాడమి అధినేత కె. శ్రీనివాస్ రెడ్డికి చిన్న పత్రికల సమస్యలపై అవగాహన ఉండడంతోపాటు సొంత పత్రికను కూడా ప్రమోట్ చేస్తున్నందున చిన్న పత్రికలకు మరింత మెరుగైన న్యాయం చేస్తారన్న ఆశాభావాన్ని చిన్న పత్రికల సంపాదకులు వ్యక్తం చేశారు.

# ఉచిత కృత్రిమ కాలు పంపిణీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త**

**10లోగా 9246990055 నంబర్‌కు వాట్సాప్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కృత్రిమ కాలు (జైపూర్) ఫూట్ పంపిణీ శిబిరాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. స్థానిక మార్వాడి గల్లి లో గల నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా నివాసంలో ఆయన చేతుల మీదుగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఉచిత కృత్రిమ కాలు జైపూర్ ఫూట్ శిబిర కరపత్రాలను ఆవిష్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోటరీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే కృత్రిమ కాలు శిబిరం కొలతలు ఈనెల డిసెంబర్ 10వ తేదీ ఉదయం 10:30 నుంచి ప్రారంభించి సాయం కాలం వరకు బాధితులకు అవసరమైన వారికి కొలతలు సేకరించి తర్వాత తిరిగి వారం రోజుల వ్యవధిలో ఫిట్మెంట్ క్యాంపును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు ఎవరైనా అనివార్య కారణాలు,అనారోగ్య రీత్యా ఎటువంటి ప్రమాదంలోనైనా కాలును కోల్పోయినట్లయితే శిబిరంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని పాల్గొనవలసిందిగా కోరారు.ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ సంస్థ కొన్ని సంవత్సరాలుగా ప్రజానీకానికి విశేష సేవలందిస్తుందని, వాటిలో భాగం ఈ కృత్రిమ కాలు అందించే ఈ శిబిరం అని వైద్యానికి సంబంధించి ఎల్లవేళలా వారికి తగిన సహాయ సహకారాలు అందించుటలో ముందుంటుందని, బాధితులు ఎవరైనా అనారోగ్య రీత్యా తమ కాలును కోల్పోయినట్లయితే ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందాలని తెలిపారు. బాధితులు తమ పేరు నమోదు చేసుకోవడానికి ఫోన్ నెంబర్ 9246990055 పై వాట్సాప్ లేదా సందేశం ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ధన్పాల్ శ్రీనివాస్, ఆకుల అశోక్, జ్ఞాన ప్రకాష్, రామకృష్ణ, పార్సి రాజేశ్వర్, శ్యామ్ అగర్వాల్, రమేష్, దర్శన్ సింగ్ సోఖీ, కమల్ ఇన్నాని తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యార్థి మృతి పట్ల న్యాయం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థి జశ్విత్ అకాల మృతిపై న్యాయం చేయాలని విద్యార్థి బంధువులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఎం ఎల్ ఏ సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు లను భాధిత కుటుంబ బంధువులు కలిసి న్యాయం చేయాలని కోరారు. విద్యార్థి మృతి పట్ల తమకు ఎటువంటి నిజాలను పాఠశాల యాజమాన్యం వివరించడం లేదని వివరించారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## 7న ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి

**ఆటో యూనియన్ల జేఏసీ పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో, మోటార్ ల బంద్ పిలుపులో భాగంగా నిజామాబాద్ ఆటో యూనియన్ల జేఏసీ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ భవన్, కోటగల్లిలో బంద్ పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా టీయుసీఐ ఏఐటియుసి, సిఐటియు, బి.ఆర్.టి.యు, ఐ ఎఫ్ టి యు ఆటో యూనియన్ల బాధ్యులు ఎం. సుధాకర్, హన్మాండ్లు, కటారి రాములు, శ్రీనివాస్, శివకుమార్, గంగాధర్ మాట్లాడుతూ.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఆటోడ్రైవర్ల జీవనం, జీవనోపాధి అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆటోడ్రైవరుకు సంవత్సరానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అమలు చేయాలన్నారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వల్ల ఆర్థికంగా నష్టపోయి – ఆత్మహత్య చేసుకున్న ఆటోడ్రైవర్ల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించాలని కోరారు. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ చెల్లించాలని, యాక్సిడెంట్ బీమాను రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఉదాసీన వైఖరిని నిరసిస్తూ ఆటో బంద్ లో భాగంగా నెహ్రూ పార్క్ నుంచి ధర్నా చౌక్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో, క్యాబ్ డ్రైవర్లు, రవాణా రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బంద్ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ల నాయకులు సాయిలు, జబ్బార్, విటల్, మోయిన్, సాయికుమార్, సయ్యద్ రఫీయుద్దిన్, అబ్దుల్ ముజీబ్, మారుతి, నబీ, షేక్ అక్లాక్, సల్మాన్ ఖాన్, షేక్ సోహెల్, వసీం, బాలాజీ, రాజేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు పొందిన సంఘంతోనే ఎంచుకున్న క్రీడకు భవిష్యత్తు

**జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఒలంపిక్ సంఘం చేత గుర్తింపు పొందిన క్రీడా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా ప్రాతినిధ్యాలతోనే తాము ఎంచుకున్న క్రీడల్లో ప్రతిభ సాధించడంతోనే భవిష్యత్తు ఉంటుందని నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా అమెచ్యూర్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని మాధవ నగర్ లోని బి ఎల్ ఎన్ గార్డెన్ లో ఆమెచూర్ టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో టైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఒలంపిక్ సంఘం చేత గుర్తింపబడిన సంఘం కావడంతో పిల్లలందరికీ టైక్వాండో సర్టిఫికెట్స్ భవిష్యత్తులో పై చదువులకు రిజర్వేషన్ల కోసం ఉపయోగపడుతుందని అన్నారు. ఇందులో ప్రతిభ నైపుణ్యతలను ప్రదర్శిస్తున్న క్రీడాకారులంతా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వచ్చే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్ సాధించి నిజామాబాద్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. మన తెలంగాణకే మంచి పేరు తీసుకురావాలని కోరుతూ శిక్షణ ఇస్తున్న మనోజ్ కుమార్ ను, తమ పిల్లలను టైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా హాజరైన సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించారు.

# సారంగాపూర్ జడ్పీహెచ్ఎస్‌కు క్రికెట్ కిట్ అందజేసిన రోటరీ క్లబ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు, నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి క్రికెట్ కిట్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయరావు మాట్లాడుతూ సారంగాపూర్ బాలబాలికలు అండర్ 17, అండర్ 19 జిల్లా జట్లకు ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. క్రికెట్ లో మంచి శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్ రంగు కృష్ణంరాజును ఆయన అభినందించారు. రోటరీ డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్ మాట్లాడుతూ ఆటలలో నేర్చుకున్న క్రీడా స్ఫూర్తి జీవితంలో కష్ట సమయాలలో సమర్థవంతంగా నిలదొక్కుకునేందుకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ క్రికెట్ లో రాణిస్తున్న తమ విద్యార్థులకు రోటరీ క్లబ్ అండగా నిలవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు బాగా ప్రాక్టీస్ చేసి రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల

సత్యనారాయణ, డి. గోపాల్, ఘనపురం దేవేందర్, లలిత, అనిత సుజాత, స్వరూప అండర్ 17 అండర్, 19 జిల్లా జట్లకు ఎంపికైన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులలో దాగి ఉన్న శక్తిని వెలికి తీసి, ప్రోత్సహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దివ్యాంగులు చాలా శక్తివంతమైన వారని, వారిలో ఏదో తెలియని శక్తి దాగి ఉందని, దానిని వెలికి తీసి, వారిని ప్రోత్సహించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. పట్టణంలోని మనోవికాస్ పాఠశాల ఆద్వర్యంలో మంగళవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను దివ్యాంగుల పిల్లలతి కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఓపికతో, ఎంతో శ్రమకు ఓర్చి, ఇలాంటి పిల్లలకు చదువు చెప్పి, కొన్ని పనులలో నేర్పరులుగా తయారు చేస్తున్న పాఠశాలలో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, ఆయాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మనో వికాస్ పాఠశాల పిల్లలకు సహకరిస్తున్న సింగరేణి ఉద్యోగులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయపడుతున్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో

ఏఐటియుసి యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, మనోవికాస్ పాఠశాల ఇంచార్జ్ టీ సురేఖ, పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు టి రాజలింగు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


# చెరుకు పండిస్తామని హామీ ఇస్తే ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీ ప్రారంభం కావాలంటే రైతులు విరివిగా చెరుకు పంటను సాగు చేయాలని, పంటమార్పిడి వ్యవసాయం చేస్తూ రైతులు చెరుకు పంటను పండిస్తామని హామీ ఇస్తే ఫ్యాక్టరీ పునః ప్రారంభం అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రూ. 20లక్షల ఎన్నార్ ఈజీఎస్ నిధులతో నిర్మించే గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేశారు.అలాగే గ్రామంలో 3లక్షల నిధులతో మొరం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ....గత బిఆరెస్ ప్రభుత్వం వల్లే రాష్ట్రం అప్పుల పాలయ్యిందని, ఆ అప్పులకు కట్టాల్సిన వడ్డీలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భారంగా మారిందని, అప్పులకు వడ్డీలు తాము కడుతూనే తాము ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరు స్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలన్ని నెరవేరుస్తుందని,రాష్ట్రంలో రైతులకు 21వేల కోట్ల రుణమాఫీ చేసిందని అన్నారు. అలాగే ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పామని ఆహామీ సైతం నెరవేర్చామని అంతే

కాకుండా రెండో పంటకు సైతం బోనస్ ఇస్తామని అన్నారు. అయితే రైతులు పంటమార్పిడి వ్యవసాయాన్ని అవాలం భించాలన్నారు. గత ప్రభుత్వల నిర్లక్ష్యం వల్లే షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయాని, తాము అధికారంలోకి రాగానే వాటిని తిరిగి తెరుస్తామని చెప్పామన్నారు. దీనికి ప్రతీ ఒక్కరూ సహక రించాలని, వరికి ప్రత్యే మ్నాయంగా చెరుకును మాత్రమే పండించాలన్నారు. ఎకరానా 60టన్నులు వచ్చే చెరుకు వంగ డాలను రైతులకు పంపిణీ చేయబడుతాయని అన్నారు.కాబట్టి ప్రతీ రైతు చెరుకును పండించేందుకు ముందుకు వస్తే ఫ్యాక్టరీ ప్రారంభం చేయడానికి సులభం అవుతుం దన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులిశ్రీనివాస్, జైతపూర్ సొసైటీ చైర్మన్ నారాయణ,గ్రామ మాజీ ఎంపిటీసి ప్రమీల, మాజీ సర్పంచ్ కోసిగ సాయిలు,పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, మాసపురం సాయిలు, బొబ్బిలి శ్రీనివాస్ , ఈరంటి లింగం, ఆనంద్ రెడ్డి, గంగాశంకర్, జహీర్, హన్మంత్ రెడ్డి, రాధాకిషన్ గౌడ్, జహీర్, పరిగె సాయిలు,ఎజాజ్, సంజీవ్, ఎల్లయ్యయాదవ్,శంకర్ నాయుడు,తహసీల్దార్ దన్వాల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ సాంస్కృతిక సారథి కళాయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న) సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మరియు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి మండలం. బండ రామారం . సూర్యనాయక్ తండ. మంచేనాయక్ తండ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, స్కిల్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూలు, రైతుకు రెండు లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు,యువతకు ఉద్యోగాలు, ఇందిరా మహిళా శక్తి, క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు, గిరిజన శిక్షణ ఉ పాధి కేంద్రాలు,ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు చేస్తున్నాము, ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు మండి కృష్ణమూర్తి. గ్రామపంచాయతీ సెక్రటరీలు. మహేందర్. వెంకటేశ్వర్లు. చైతన్య సాంస్కృతిక సారథి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉ దయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. దప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష . గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా స్టోర్స్ ఎస్ఈ గా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న ఏరియా స్టోర్స్ ఎస్ఈ పైడీశ్వర్ ను గురువారం స్టోర్స్ ఉద్యోగులు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు.ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి అతిథులుగా ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ హాజరై పైడీశ్వర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి

నాయకులు పెద్దపల్లి బానయ్య, వెంకటేశ్వర్లు, సిహెచ్పి శర్మ, స్టోర్స్ పిట్ కార్యదర్శి కే ఓదేలు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్,శ్రీశైలం, తిరుపతి, స్టోర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్ లో ఎన్డీసీసీ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోదండరామ్‌కు వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామం అభివృద్ధి చెందుతున్నదని గ్రామంలో బీడీ కార్మికులు, రైతులు, వ్యాపారులు వారి అవసరాల కోసం బ్యాంకు ఖాతాలు తీసుకుంటారని, దీనికిగాను జానకంపేట గ్రామంలో బ్యాంక్ లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు కలుగుతు న్నాయని,ఎన్డిసిసి బ్యాంకు నిజామాబాద్ బ్రాంచ్ ని జాన్కంపేట్ గ్రామంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ ఎమ్మెల్సీ కోదండరాంను సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ కోరారు.ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కోదండ రాంను అయన నివాసంలో జాన్కంపేట్ సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ తో పాటు పలువురు ప్రతినిధి బృందంతో కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రభుత్వంతో మాట్లాడి...వెంటనే బ్యాంకు ఏర్పాటు అయ్యే విధంగా సహకరించాలని వినతి పత్రంలో కోరారు.ఇందుకు ఎమ్మెల్సీ బ్యాంకు ఏర్పాటుకు సహకరిస్తానని సానుకూలంగా స్పందించారన్నారు.అలాగే నూతన సొసైటీ కార్యాలయం నిర్మాణానికి సహకరించాలని కోరగా ఎమ్మెల్సీ నిధులనుండి మంజూరు చేయడానికి హామీ ఇచ్చారని తెలిపారు.

## ఉద్యోగ సమస్యల చిట్టా మాత్రమే అందజేయాలి

శాలువా, బొకేలతో సన్మానాలకు స్వస్తి చెప్పాలి

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఒక చిట్టాను మాత్రమే అందజేయాలని, శాలువాలు, బొకేలతో చేసే సన్మానాలకు స్వస్తి చెప్పాలని నిజామాబాద్ అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగాజిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో మొదటగా.. మలిదశ ఉద్యమకారుడు స్వర్గీయ శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని టీఎన్జీవో జిల్లా కార్యవర్గం 2 నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను, ఉ ద్యమకారులను స్మరించుకొన్నారు. అనంతరం ఎజెండా అంశాలపై, వివిధ శాఖల ఉద్యోగుల సమస్యలపై సుధీర్గంగా చర్చించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ.. పదవి బాధ్యతలు చేపట్టి నేటికీ నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సమస్యల

పరిష్కారానికి, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించిన ప్రతి ప్రాథమిక సభ్యుడికి, జిల్లా కార్యవర్గ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉద్యోగ మిత్రులు టిఎన్జీవో కార్యాలయానికి బొకేలు, శాలువాలతో రావద్దని, మీకున్న ఉద్యోగ సమస్యలతో వచ్చినట్టయితే వాటిని మాత్రమే ఆత్మీయంగా స్వీకరించి జిల్లా పరిధిలో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరిస్తూనే క్లిష్టమైన సమస్యలను టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. హుస్సేని దృష్టికి తీసుకెళ్లి వారితో సమన్వయపరచుకొని వాటిని పరిష్కరించుటకు మా వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.చివరగా ప్రతి ప్రాథమిక సభ్యులు టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విధిగా టీఎన్జీవో సభ్యత్వాన్ని పొంది,హక్కుల సాధన కొరకు పోరాడేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు టీఎన్జీవో లో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, బదిలీల కారణంగా ఇతర జిల్లాకు వెళ్లిన కారణంగా వారిని టీఎన్జీవోస్ పక్షాన శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాభినందనలు తెలిపారు. సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, పెద్దోళ్ల నాగరాజు, కోశాధికారి సుంకరి దినేష్ బాబు,సలహాదారులు ఆకుల ప్రసాద్, వనమాల సుధాకర్, యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల పోరాట ఫలితంగానే మహిళలకు రిజర్వేషన్లు

ఐద్వా మండల కమిటీ సభ్యులు తెల్లాకుల రజిని

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మంగళవారం వీరనారి మల్లు స్వరాజ్యం ప్రాంగణమునందు ఐద్వా గ్రామ మహాసభ ఉప్పర నవ్య అధ్యక్షతన జరిగినది.ఈ మహాసభకు ఐద్వా మండల కమిటీ సభ్యులు తెల్లాకుల రజిని ముఖ్య అతిథిగా మాట్లాడుతూ మహిళ సంఘాల పోరాట ఫలితంగా అనేక విజయాలు సాధించామని,రాజ్యాధికారంలో,ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధించామని,నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఇందుకు మహిళలు గర్వపడాలని, మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేంత వరకు మహిళ సంఘాలు ముందుకు వచ్చి పోరాడాలని, ఎన్నో విజయాలు సాధించిన మహిళలు కొంతమంది కామాంధుల కబంధ హస్తాలకు చిన్నారులు,బాలికలు అత్యాచారానికి,హత్యకు గురవు తున్నందుకు చాలా విచారించదగిన విషయమని చెప్పారు.అనంతరం మహాసభ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ ఐద్వా కార్యదర్శిగా ఉప్పర నవ్య,అధ్యక్షురాలుగా గద్దె స్వాతిని ఎన్నుకున్నారు.ఈ మహాసభలో గుద్దేట తిరుపతమ్మ, మంద వాణి,గద్దల ఝాన్సీ,ఉప్పర నాగలక్ష్మి,మంద మరియమ్మ, మంద మహబూబ్,గంగుల సరోజిని పాల్గొన్నారు.

## భవనాల అనుమతులకు ఇక బిల్డ్ నౌ

(మొదటి పేజీ తరువాయి)..

ఉండగా, ఐటీలో బెంగుళూరుతో పోటీ పడుతూ దూసుకు పోతోందని వెల్లడించారు. ఈ రంగంలో 10 లక్షల మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులు నగరంలో పని చేస్తున్నారని తెలిపారు. " ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 18 కిలోమీటర్ల పొడవుతో రెండు ఎలివేటెడ్ కారిడార్లను చేపడుతున్నాం. సావిల్స్ గ్రో హబ్ రిపోర్ట్ ప్రకారం హైదరాబాద్ నగరం పట్టణాబివృద్ధిలో ప్రపంచంలోనే ఐదో స్థానంలో ఉంది. మూసీ సుందరీకరణ తదితర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ద్వారా మొదటి స్థానం కోసం పోటీ పడుతున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు భాగంగా మంగళవారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి పాతబస్టాండ్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కాంగ్రెస్ నాయకులు నోముల ఉపేందర్ గౌడ్, సోత్కు సుదర్శన్, ఇతర పార్టీల నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ఆరోగ్య సిబ్బందిచే పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన వైద్య శిబిరంలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్స్ (ఆఫ్రాన్స్ గం షూస్, హ్యాండ్ గ్లౌజులు, సబ్బులు, నూనెలు) అందించి, అదేవిధంగా వారికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ముఖ్య అతిథిగా హాజరై, ఎస్సెచ్జి గ్రూప్ సభ్యులకు ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల మేనేజర్లు, ఫీల్డ్ అధికారులచే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి, రెవెన్యూ అధికారి పీ కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్,మెప్మా విభాగం ఇంచార్జ్ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, జూనియర్ అకౌంట్స్ అధికారి ఏ నాగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు ఏ రాణి, బి శ్రీనివాస్, బి లక్ష్మీరాజు, జి రాజేందర్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కార్మెల్ అకాడమీలో ఘనంగా ఫీస్ట్ డే వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫీస్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం జెవిఆర్ రెక్స్ మాట్లాడుతూ, పాఠశాలలో నేడు పునీతున్ని స్మరించుకొని, ఫీస్ట్ పండుగ చేసుకోవడం జరిగిందన్నారు. సమాజానికి చేసిన ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకోవడం ఈ వేడుకల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ సందర్భంగా చిల్డ్రన్స్ డేలో గెలిచిన 175 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ బహుమతులు కేవలం విద్యలో మాత్రమే కాక,వారి నైపుణ్యాలను సైతం గుర్తించి ఇచ్చినవని,విద్యార్థుల్లో సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉ ద్దేశ్యమని పేర్కొంటూ,ప్రతి విద్యార్థి కృషితో ఎదిగే అవకాశం పొందాలని,సమాజంలో సమానత్వం సాధించడంలో విద్య ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు.1963 లో ప్రారంభమైన ఈ విద్యా సంస్థ,2008లో జూనియర్ కాలేజీని జోడించి,2024 లో డిగ్రీ కాలేజీ ప్రారంభించబడి,ప్రస్తుతం ఒక గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌గా మారిందని తెలుపుతూ,ఈ పాఠశాలతో చుట్టుపక్కల ఉన్న ఎంతోమంది విద్యార్థులు విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగంలో ఉన్నారని, ఇప్పుడు సైతం ఈ విద్యాసంస్థలో ఎంతోమంది విద్యార్థులు చదువుతున్నారని, వారి బంగారు భవిష్యత్ బాగుండాలని,వారి భవిష్యత్తును మెరుగుపరచడం ఈ సంస్థ లక్ష్యంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగళ్ పహాడ్ గ్రామంలో వ్యక్తి అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగళ్పహాడ్ గ్రామానికి చెందినఓ వ్యక్తి గత నెల19నుండి కనబడడం లేదని ఆ వ్యక్తి భార్య ఫిర్యాదు చేసినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉ న్నాయి.మంగళ్పహాడ్ చెందిన దేగాం నరేందర్ (47) అనే వ్యక్తి గత నెల 19 న ప్రైవేటుహాస్టల్ లో పని నిమిత్తం బయటకు వెళ్లిన తన భర్త తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వాకబు చేసినా వివరాలు లభించకపోవడంతో దేగాం నరేందర్ భార్య దేగాం లక్ష్మీ మంగళవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## వికలాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన

కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతి లో మహిళా వికలాంగురాలకు పుష్పగుచ్చం ఇచ్చి ఇతర వికలాంగులను శాలువాతో సన్మానించి వికలాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


## పెండింగ్ లోనున్న ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2020- 21 నుండి మంజూరైన లబ్ధిదారులకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అసంపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల ఎంపీడీఓ ఏన్ రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఉపాధి కొరకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్న పెండింగ్లో వున్న నిధులు ఇంకా విడుదల చేయకపోవడం దళిత యువకులు కార్పొరేషన్ నిధుల కోసం వేచి చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, వెంటనే ఎస్సీ కార్పొరేషన్ నిధులను విడుదల చేసి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి, ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బచ్చలి కిషోర్, అసంపల్లి అఖిల్, అనిల్ లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్

## చెన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంగళవారం చెన్నూరులోని మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గత ప్రభుత్వం 3లక్షల కోట్లు అప్పు ఉందని చెప్పిందని, కానీ అప్పు 7 లక్షల కోట్లకు పైగా ఉందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజాపాలనను అందిస్తున్నాడని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో పక్కాగా అమలు చేశామని స్పష్టం చేశారు. ఉచిత బస్సు ప్రయాణానికి టిజిఆర్టిసి కి 300 కోట్లు కేటాయిస్తుందని, 4000 కోట్ల రూపాయలను ఉచిత బస్సు ప్రయాణానికి టిజిఆర్టిసి ఖాతాలో జమ చేసిందన్నారు. రైతులకు రెండు లక్షల పైగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించేవారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అక్రమ కేసులు అరెస్టులు ఉండవన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ ఉందని, అభివృద్ధి కొరకు ప్రశ్నించే హక్కు ఉందని తెలిపారు. త్వరలోనే చెన్నూరులో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు మొదలు పెడతామన్నారు. అనంతరం నియోజకవర్గంలోని అర్జున గుట్ట, రాపన్ పల్లి, రొయ్యలపల్లి, రాంపూర్, దేవులవాడ, పారుపల్లి ఆలుగామ, జనగామ గ్రామాల్లో 80 లక్షల రూపాయల డిఎంఎఫ్టీ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

### రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

### 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి

### ఏరియా జిఎం లను ఆదేశించిన సింగరేణి సిఎండి ఎన్ బలరాం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని, సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి చైర్మన్, ఎండి ఎన్ బలరాం ఆదేశించారు. మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జిఎం లతో ఉత్పత్తిపై వీడియో కాన్ఫరెన్స్ తో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని తెలిపారు. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని, కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడంతో సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమని తెలిపారు. స్వీయ రక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు.




నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసిపి, ఇల్లందులోని రోంపేడు ఓసిపి లో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలని తెలిపారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, కో వేంకటేశ్వరరెడ్డి, కో ఆర్డినేషన్ జిఎం ఎస్డిఎం సుభానీ, మార్కెటింగ్ జిఎం డి రవిప్రసాద్, కార్పోరేట్ జిఎం లు, ఏరియా జిఎం లు పాల్గొన్నారు.

## హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ అరెస్ట్ హేయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ అక్రమంగా అరెస్టు చేయడం హేయమని, ఆయనే అరెస్టును ఖండిస్తూ, సింగరేణి వ్యాప్తంగా నిరసన జ్వాలలు రేకెత్తాయని హెచ్ఎంఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ తెలిపారు. రియాజ్ అహ్మద్ అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ లోనీ ఆర్కేపీ సీఎస్పీలో నల్ల బ్యాడ్జిలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు వ్యాపార సంఘాలుగా మారి, కార్మిక హక్కులను, సమస్యలను గాలికి వదిలేసారని, కార్మిక గొంతుకై, ఐక్య కార్మిక సంఘాల కూటమి ఏర్పాటు చేసి, కార్మికులు చైతన్యం చేస్తున్నాడనే రియాజ్ అహ్మద్ ను అక్రమంగా నిర్బంధించడం పిరికితనమని ఆరోపించారు. ఈ విధంగా వ్యవహరించే గత ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం కోల్ బెల్ట్ లో ఘోర పరాజయం చెందిందని అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు. అక్రమ అరెస్టులు ప్రశ్నించే గొంతుకలను ఆపలేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చొప్పరి రామస్వామి, గోమాస ప్రభాకర్, అశోక్ కుమార్, ముఖేష్ ,థామస్ లు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల కేంద్రంలో ఘనంగా శ్రీకాంత చారి వర్ధంతి వేడుకలు

### నీ మరణం తెలంగాణ సహకారానికి బాటలు వేసింది

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎక్స్ ఎంపీపీ తాటికొండ సీతయ్య



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)తెలంగాణ మలిదశ ఉద్యమం అమరవీరుడు శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేసి తెలంగాణ ఉద్యమాన్ని ఒక మలుపు తిప్పిన ఉస్మానియా క్యాంపస్ విద్యార్థి ఉద్యమ ధీరుడికి గత నివాళి అర్పించిన బిఆర్ఎస్ మండల నాయకులు తాటికొండ సీతయ్య. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాంతాచారి నేను సైతం ప్రపంచానికి సమిధనొక్కటి ఆహుతి ఇస్తాను,అని మహాకవి శ్రీశ్రీ గారి మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి అగ్నికి ఆహుతి ఐయ్యి ఆత్మ బలిదానం చేసినటువంటి గొప్ప వ్యక్తిని తెలియజేశారు. ఉద్యమ నాయకుడికి జోహార్లు అర్పిస్తూ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గౌడ్,ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న, కొండగడుపుల వెంకటేష్, వీరయ్య, వెంకటేష్, మనోజ్ లు పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా ప్రజాపరిపాలన విజయోత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పరిపాలన విజయోత్సవాలను ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తో కలిసి ప్రారంభించారు. బాన్సువాడ మున్సిపాలిటీ కార్యాలయం నుండి తాడ్కోల్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున మహిళలు ప్రజాప్రతినిధులు వివిధ వర్గాల ప్రజలు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఆయా వార్డులలో పలు ప్రదేశాలలో నిలువ ఉన్న చెత్తను తొలగించి అక్కడ ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందని అన్నారు. మహిళకు ఉచిత బస్సు సౌకర్యం 2 లక్షల రైతుల రుణమాఫీ సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ లతోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టి నిజమైన ప్రజా ప్రభుత్వంగా పేరు పొందిందని అన్నారు. పరిసరాల చుట్టూ చెత్త వేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాలేఖ్, ఎజాస్, నార్ల సురేష్,అలీమొద్దీన్ బాబా, యండి. దావూద్, ఉదయ్, వహబ్, హకీమ్, లింగమేశ్వర్, నర్సగొండ, అఫ్రోజ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బఫర్ జోన్ లో ఉన్న బహుళ అంతస్థుల నిర్మాణాలు కూల్చివేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఊరు మందమర్రి ఊర చెరువు బఫర్ జోన్ ఏరియాలో తవక్కల్ పాఠశాల తోపాటు ఇతర బహుళ అంతస్తుల నిర్మాణాన్ని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 30 మీటర్ల లోపు నిర్మించారని, బఫర్ జోన్ లో ఉన్న ఆ బహుళ అంతస్తుల నిర్మాణాలన్ని కూల్చివేయాలని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి నయన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు, చీఫ్ మినిస్టర్ ఆఫీస్(సిఎంఓ) కార్యాలయానికి ఫిర్యాదు చేసినట్టు మంగళవారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి, ఇప్పటికైనా ఊర చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు

## మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రం నందు ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముందుగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ పున్నం చందర్, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఏపీఎం పద్మలత, పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధిర మండలం దెందుకూరు పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్)టీచర్ గా సెలెక్ట్ అయిన యండ్రాతి సురేష్,ను మండల అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పిఆర్ రాణి,మండల స్పెషల్ ఎడ్యుకేటర్స్ హనుమంతరావు, ప్రశాంతి ఎంఆర్సి స్టాఫ్ పిల్లలు,వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాన్సువాడ బారాస ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బారాస పార్టీ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో కాసోజి శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ ,బారాస బాన్సువాడ నియోజకవర్గం నాయకుడు ,షేక్ జుబేర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్ చారి లాంటి అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. వారిని తెలంగాణ సమాజం ఎన్నటికీ మర్చిపోరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ బారాస నాయకులు మోచి గణేష్, బురిగా రి మహేష్ ,అనిల్ కుమార్, రమేష్ యాదవ్, శివ సూరి, గౌస్, ఆటో మౌలా, తోపాటు బారాస నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి నాయకుడు వేధింపులకు యువతి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షుడు శ్రీనాథ్ వేధింపులు తాళలేక బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తి కి చెందిన జంగపల్లి సాయి స్నేహిత సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని, ఆత్మ హత్య చేసుకుంది. బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, బెల్లంపల్లి 1టౌన్ సిఐ దేవయ్య తెలిపిన వివరాల ప్రకారం,పట్టణానికి సాయి స్నేహిత సోమవారం తన ఇంట్లో దూలానికి చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించిందని, గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, మెరుగైన వైద్యం కొరకు మంచిర్యాల పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ స్నేహిత మరణించింది. కాగా స్నేహిత పట్టణానికి చెందిన శ్రీనాథ్ తో గత కొన్ని సంవత్సరాలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారని, స్నేహితను శ్రీనాథ్ తరచుగా శారీరకంగా,మానసికంగా వేధింపులు గురి చేసేవాడని, ఆ వేధింపులు భరించలేక స్నేహిత ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా కుమార్తె మరణంతో ఆమె కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


# అభివృద్ధిలో పదంలో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా

**- నాకు రాజకీయంగా అక్కున చేర్చుకుని దీవించింది చంద్రుగొండ**

**- త్వరలోనే ఓ కొత్త ప్లాన్ తో గ్రామల రూపురేఖలు మార్చా బోతున్న**

**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం ప్రజా విజయోత్సవం - పనులజాతర కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు, ముందుగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ 3 కోట్ల 60 లక్షలతో వేసిన సీసీ, గ్రావెల్స్, రోడ్లను ప్రారంభించారు. 58 మందికి షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా రూ 6 కోట్ల 74 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎం సహాయ నిధి కింద రూ ఒక కోటి 58 లక్షల 45 రూపాయలు, ఎల్ ఓ సి కింద 80 లక్షలు 75 వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే 97 శాతం రైతులందరికీ రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ కింద మంజూరైన 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వాటిని కూడా అవసరం ఉన్న చోట మంజూరు చేసి పనులను ప్రారంభిస్తామన్నారు. అలాగే అంగనవాడి నూతన భవనాలు నియోజకవర్గ వ్యాప్తంగా 100 నిర్మించడం జరిగిందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం, మినరల్ వాటర్ ఉండేలా చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, క్రీడా సామాగ్రి, టింకరింగ్ ల్యాబ్ లు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాను అన్నారు. చంద్రుగొండ మండలం రాజకీయంగా తనను అక్కున చేర్చుకొని నన్ను దీవించిందని ఇక్కడ ప్రజల రుణం అభివృద్ధి రూపంలో తప్పక తీర్చుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, బడుగు శంకర్, చాపల మడుగు రాములు, జాకీర్, ఇంజం అప్పారావు పాల్గొన్నారు.

## హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

హోంగార్డుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లాలోని బెల్లంపల్లి పట్టణ హోంగార్డు సకినాల సత్య నారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, శాంతియుత దీక్ష చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హోంగార్డ్ వ్యవస్థను వెంటనే పర్మినెంట్ చేయాలని, చనిపోయిన హోంగార్డు కుటుంబాలలో వెంటనే ఒకరికి ఉదయం కల్పించాలని, అన్యాయంగా తొలగించిన హోం గార్డులను వెంటనే తిరిగి సర్వీస్ లోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ అయిన హోంగార్డులకు గుడ్ న్యూస్ స్కీం కింద తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, 60 సంవత్సరాల వయస్సును 65 సంవత్సరాలకు పెంచాలని, వివిధ రకాల బెనిఫిట్లను హోంగార్డులకు కల్పించాలన్నారు. వారి సమస్యలను హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ రోజున అన్ని పరిష్కరించాలని హోంగార్డు జాగ్ తరపున ఆయన ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

## కామ్రేడ్ బాల మల్లేష్. మరణం తాడిత పిడిత ప్రజా వర్గానికి తీవ్రమైన లోటు :-సిపిఐ నేత దుబాస్ రాములు వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ బాల మల్లేష్ హత్యాత్తుగా ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ నగరంలో మరణించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా సమితి పక్షాన , సిపిఐ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ కమిటీ తరపున బాన్సువాడ సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణలో మంగళవారం సంతాప సభ నిర్వహించడం జరిగింది. బాల మల్లేష్ చిత్రపటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సంతాప సభను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కార్యదర్శి, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు మాట్లాడుతూ బాల మల్లేష్ అన్న మరణించడం కార్మిక వర్గానికి తాడిత పీడిత ప్రజానీకానికి, సిపిఐ పార్టీకి వ్యవసాయ కార్మిక సంఘానికితీవ్రమైన లోటు అనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాల మల్లేష్ అన్నా ఆశయ సాధన కొరకు కార్మిక వర్గం కృషి చేయాలని ఆయన తెలిపారు. బాల మల్లేష్ విద్యార్థి సంఘం నుండి అంచెలంచెలుగా ఎదిగి పార్టీ సిద్ధాంతమేరకు ఉద్యమాలలో చురుకుగా పాల్గొనే వారని ఆయన తెలిపారు. ఆయన మరణించడం తీవ్రమైన లోటు అని ఆయన పేర్కొన్నారు. ఏఐటీయూసీ బాన్సువాడ డివిజన్ కార్యదర్శి డి శంకర్ మాట్లాడుతూ బాల మల్లేష్ మరణించడం కార్మిక వర్గానికి ప్రజానీకానికి తీవ్రమైన లోటు అని ఆయన ఆశయ సాధన కొరకు మనమందరం పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కమ్మరి రాములు, సతీష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎం లక్ష్మీనారాయణ, సుజాత, శివకుమార్, సత్యవ్వ, సాయిలు, సాయవ్వ, తదితరులు, పాల్గొన్నారు.

## సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం సిద్దాపూర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను బుధవారం ఆకస్మికంగా పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ సిద్దాపూర్ రిజర్వాయర్ రూ. 258 కోట్ల రూపాయల వ్యయంతో, ఒక టీఎంసీ కేపసిటీ తో నిర్మిస్తున్నాం, నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి కావాలి 24 గంటలు నిర్మాణ పనులు షిఫ్టుల వారిగా జరిపించాలి. నాలుగు ఆనకట్టల నిర్మాణ పనులను మరింత వేగంగా జరిపించాలని ఎక్కువ యంత్రాలను తెప్పించి మరింత వేగంగా రాత్రింబవళ్లు పనులు చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఇరిగేషన్ అధికారులు, ఇంజనీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. పనులు వేగంగా జరిపించడంతో పాటుగా నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు. రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని నిత్యం పర్యవేక్షిస్తూ ఉంటాను. వచ్చే వానాకాలం నాటికి పనులు పూర్తి చేయాలి. సిద్దపూర్ రిజర్వాయర్ నా ఆశయం, ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా సాగునీరు అందాలి, ఆర్థికంగా రైతులు స్థిరపడాలని నా కల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎజాస్, యండి. దావూద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో రాజ్ గోపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చేనేత సమస్యలపై పోరాటం తోటే నా రాజకీయ రంగ ప్రవేశం జరిగిందని, చేనేత అన్నలకు నాకు అవినాభావ సంబంధం ఉందన్నారు...తెలంగాణ ఉద్యమంలో అణగారిన వర్గాలు, పేదలు, నిరుద్యోగులు, రైతులు ప్రతి ఒక్కరు కూడా తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొని కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమాన్ని చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని, తెలంగాణ ఒక పార్టీదో, ఒక కుటుంబంతో కాదని, ప్రజా ఉద్యమం ద్వార తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నామని గుర్తు చేసారు. గత పది సంవత్సరాల కాలంలో చేనేత కార్మికులకు న్యాయం జరగలేదన్నారు..గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల్ని చేనేత రంగాన్ని కేవలం ఓట్ల కోసం వాడుకున్నారే తప్పా నిజమైన ప్రేమ చూపించలేదన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు వారితో నేపించి చేతులు దులుపుకొందని, పదేళ్ల పాటు చేనేతక సంఘాలకు ఎన్నికలు కూడా నిర్వహించకుండా సంఘాలను నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం అన్ని రంగాలను అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిందని, వాటి నుండి కోలుకోవడానికే ప్రభుత్వానికి సమయం పడుతుందని, గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే , కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులకు మిత్తి కడుతూ పథకాలను కొనసాగిస్తుందన్నారు..

## తెలంగాణ మైన్స్ సాండ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

తెలంగాణ మైన్స్, ఇసుక లారీ అసోసియేషన్ ఓవర్ లోడ్ పై హైదరాబాదులో తేది 8-12-2024 నాడు రాష్ట్ర నిర్వహిస్తున్నారు. ఈ సాదస్సుకు సంబంధించిన పోస్టర్లను ప్రొఫెసర్ కోదండరాం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సుర్వి దామోదర్ గౌడ్, లీగల్ అడ్వైజర్ వెన్నపూజ పరశురాజ్, ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్, సుర్వి లింగస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి తుమ్మల పవన్ కళ్యాణ్ రెడ్డి, కార్యదర్శి జక్కల వెంకటేశ్ యాదవ్, నూలి రఘునాథరావు, సుర్వి రవి గౌడ్, సుర్వి మల్లేష్ గౌడ్, మేకల మహేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారికి ఘనంగా నివాళులర్పించిన మలిదశ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మండల మలి దశ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బి నగర్ చౌరస్తాలో తెలంగాణ మాలి దశ ఉద్యమ కారుడు దాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ మలి దశ ఉద్యమ కారుల పక్షాన వారికి నివాళులు అర్పించడం జరిగింది నేను సైతం ప్రపంచానికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను. అని శ్రీ శ్రీ అన్నట్లు.. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఆయువు పోసిన అమరుడా.. నీ త్యాగాలను మేము మరవం అమరుడా శ్రీకాంతుడా!! ఆవేశం ఆపుకోలేక.. ఆక్రోశం చూపియలేక.. ఎంతో గుండె ధైర్యంతో నీకునివే ఆహుతైనవాడ.. 60 ఏండ్ల తెలంగాణ పోరాటానికి దారి చూపినవాడు శ్రీకాంత చారి అని మాలి దశ ఉద్యమ కారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉడుత గంగాధర్ , ఎర్రవట్టి సాయిబాబా, గంజివర్ చందు, .దండు విజయ్ ,.భీమా నాయక్. రాజు. కృష్ణ. మారుతి. పవన్ .గంగారాం. భాస్కర్ గౌడ్ ,తదితరులు ,పాల్గొన్నారు.

# కాదేపురం గంగన్న పై చేసిన ఆరోపణలు ఖండిస్తున్నాం

**ఆరోపణలు చేసిన వారు గంగన్నకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.....**

**లేదంటే అసోసియేషన్ పరంగా చర్యలు తీసుకుంటాం...**

**క్షమాపణ కోరకపోతే చట్టరీత్యా చర్యలకు వెనకడం....**

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగారాంపై ఆరోపణలను ఖండిస్తున్నామని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పూరి మల్లేష్ పేర్కొన్నారు. మంగళవారం బాన్సువాడలోని రోడ్డు భవనాల శాఖ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత నెల 29న హైదరాబాదులో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభ నిర్వహించామని ఆ మహాసభ నిర్వహణకు రాష్ట్ర కమిటీ సభ్యులందరూ తమవంతుగా నిధి వసూలు విలేకరులను సమీకరణ చేయాలని అనుకున్నామని అందుకు బాధ్యత తీసుకున్న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జిగా ఉన్న కాదేపురం గంగన్న కు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బాన్సువాడ నుండి నిధి వసూలు చేసి రాష్ట్ర కమిటీకి అందించారని తెలిపారు. ఇదే విషయంపై కామారెడ్డి జిల్లా కమిటీ నాయకులు వారికి తెలియకుండా వారికి చెప్పకుండా ఉపాధ్యక్షులైన గంగన్న బాన్సువాడ నుండి అక్రమ వసూలకు పాల్పడ్డారు. విలేకరుల సమావేశంలో ఆరోపణలు చేయడం గంగన్నను అవమానం పరిచినట్లేనని అన్నారు. గంగన్న అక్రమ వసూలుకు పాల్పడినట్లయితే రాష్ట్ర కమిటీకి ఫిర్యాదు చేసి చర్చించాల్సి ఉండగా రాష్ట్ర నాయకత్వానికి చెప్పకుండా గంగన్న పై ఆరోపణలు చేయడం తీవ్రంగా పరిగణించబడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మహాసభల నిర్వహణలో భాగంగా రాష్ట్ర కమిటీ సభ్యులందరూ నిధి వస్తువులకు బాధ్యత తీసుకున్నారని, అందులో భాగంగానే రాష్ట్ర మహాసభల నిర్వహణ కోసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాదేపురం గంగన్న బాన్సువాడ నుండి తమ వంతుగా నిధి వసూలు చేసి రాష్ట్ర కమిటీకి అందజేశారని ఆయన ఇచ్చిన నిధి వల్లనే రాష్ట్ర మహాసభలు విజయవంతమయ్యాయని అన్నారు. అటువంటి గంగన్న పై జిల్లా నాయకులు రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చించకుండా విషయం చెప్పకుండా తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. అటువంటి జిల్లా నాయకులపై త్వరలోనే అసోసియేషన్ పరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందేల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల విజయవంతానికి తమ వంతు బాధ్యతగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అయినా కాదేపురం గంగన్న నిధి వాసులు చేసి రాష్ట్ర కమిటీకి అందజేశారని రాష్ట్ర మహాసభల విజయవంతం కృషిచేసిన గంగన్న పై అవస్థవాలు మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేసిన జిల్లా కమిటీ నాయకులు వెంటనే విలేకరుల సమావేశంలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారు క్షమాపణలు గనుక చెప్పినట్లయితే వారిపై అసోసియేషన్ పరంగా చర్యలు తీసుకోవడంతో పాటు చట్టరీత్యా కూడా చర్యలు తీసుకో వడానికి వెనకంజ వేసేది లేదని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న, జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు స్వామి పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


## బాన్సువాడ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

**అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారం కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం సందర్శించి ప్రతి తరగతి గదిలో తిరుగుతూ విద్యార్థినులకు సిలబస్ పరంగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ప్రిన్సిపాల్ అసద్ ఫారుక్, అధ్యాపక బృందంతో మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని కళాశాల రికార్డులను, అధ్యాపకుల టీచింగ్ డైరీస్, అటెండెన్స్ రిజిస్టర్స్, వార్షిక ప్రణాళికలను పరిశీలించారు. కళాశాలలో స్టడీ అవర్స్ యూనిట్ టెస్ట్ లు, గేమ్స్తదితరఅంశాలను అడిగితెలుసుకున్నారు.అధ్యాపకుల 95 రోజుల ప్రణాళికను సిద్ధం చేసుకునిదానిప్రకారంవిద్యార్థినులకుతరగతులుచెప్పాలనిసూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోరావాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. విద్యార్థులు 100% ఉత్తీర్ణత శాతం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు.

## ప్రజాపాలన ప్రజావిజయోత్సవాలలో భాగంగా చెత్త నిర్మూలనలో ప్రజల మనిషి రాజన్న

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా పారిశుధ్య కార్మికులు 19,వ వార్డు హ్యాండ్లూ మార్కెట్ దగ్గర ఏర్పడిన చెత్తకుప్పలను తొలగించి సుందరీకరించి ముగ్గులు వేసి ఇచ్చట చెత్త వేయరాదు వేసినచో వెయ్యి రూపాయల జరిమానా విధించబడును అని ప్రజలకు తెలిసే విధంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. నరసింహ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ బాబా షరీఫ్,రేణు కుమార్, హనుమాన్ ప్రసాద్, అంజయ్య, పారిశుద్ధ కార్మికులు మరియు గంగారం పాల్గొన్నారు

## బాన్సువాడ ప్రజా పాలన విజయోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలో ప్రజాపాలనప్రజావిజయోత్సవాల్లో భాగంగా మంగళవారం బాన్సువాడ పురపాలక సంఘకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గత ఏడాది కాలంగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి వివరించి, స్వయం సహాయక గ్రూపు మహిళాశక్తి సభ్యులకు , వీధి వ్యాపారులకు బ్యాంక్ లోను చెక్కులను పంపిణీ చేసిన పోచారం. ఇటీవల ప్రారంభించిన మహిళా శక్తి క్యాంటీన్ లో స్థానిక నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన పోచారం. అనంతరం బాన్సువాడ పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిఆవరణలోతాత్కాలికంగా నిర్మించే షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ , పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు,మహిళలు, అధికారులు.

## అయ్యప్ప స్వామి మాలదారులకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరిసంహ స్వామి దేవాలయం వారి చారిత్రక నిర్ణయం

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరిసంహ స్వామి దేవస్థానం వారు చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. అయ్యప్ప స్వామి మాలదారులకు మొట్టమొదటి సారిగా ఈ నెల 11న బుధవారం రోజున ఉదయం 6గంటలకు స్వామి వారి గిరిప్రదక్షణను ప్రారంభిస్తున్నారు. గిరిప్రదక్షణ అనంతరం ఈ ఒక్కరోజు ఉదయం 7గంటల నుండి 8.45వరకు స్వాములందరికి ప్రత్యేకంగా గర్భాలయ దర్శనంతో పాటు, ప్రత్యేక ప్రసాదం అందిస్తున్నారు. కావున ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరు. ప్రతి గ్రామంలో ఉన్న అయ్యప్ప స్వాములు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోగలరు స్వామియే శరణమయ్యప్ప.

## మంత్రి పదవి కోసమే మాలల ఉద్యమం

**మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ**

టైమ్స్ఆఫ్ వార్త-ధర్మసాగర్:

తెలంగాణ రాష్ట్రంలో మాదిగ జానాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాలల ఉద్యమం ఎందుకు చేస్తున్నాడో తెలంగాణ ప్రజలకు తెలుసని, తన మంత్రి పదవి, స్వార్థం కోసమే తప్ప మాలల మీద ప్రేమతో కాదని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవుల కోసం అన్ని పార్టీలను రెండు రౌండ్లు వేసిన వ్యక్తి గడ్డం వివేక్ అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే ఆపార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజులు పార్టీకి వ్యతిరేకంగా మాలల ఉద్యమం చేయడం పార్టీని వ్యతిరేకించినట్లేనని వాళ్ళను పార్టీ నుండి

సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ లకు అన్యాయం జరుగుతుందని ఆనాడు మాల మేదావులే మాదిగ ఉద్యమానికి మద్దతు తెలిపారని గుర్తుచేశారు. తన స్వార్థం కోసం ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేసి మంత్రి పదవి కొట్టేయాలని వివేక్ చూస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలుపరచాలని లేకపోతే మాదిగల సత్తా ఏమిటో ప్రభుత్వానికి చూపిస్తామని హెచ్చరించారు.

## రికార్డుల నిర్వహణలో అలసత్వం తగదు

**పుస్తక నిర్వహణలో నిబంధనలు పాటించాలి**

**ఏపీఎం వేణు, సిబిఓ ఆడిటర్ వెంకట్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట

గ్రామైక్య సంఘాల సహాయకులు వివో రికార్డుల నిర్వహణలో అలసత్వం చేయడం తగదని వర్ధన్నపేట ఏపిఎం వేణు, సెర్ప్ సిబిఓ ఆడిటర్ వెంకట్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ కార్యాలయంలో సెర్ప్ సీఈఓ మేడం ఆదేశానుసారం వరంగల్ జిల్లా డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచన మేరకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంతర్గత ఆడిట్ ను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా వివోలను ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్2024 వరకు జరిగిన లావాదేవీల రసీదు, ఓచర్ సపోర్ట్ బిల్లులతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. ఆడిట్లో గుర్తించిన లోపాలను నివేదిక రూపంలో జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. రికార్డుల నిర్వహణలో కొట్టివేతలు

దిద్దుబాట్లు తోపాటు ఎలాంటి పొరపాట్లు పునరావృత్తం అయినట్లయితే శాఖ పరమైన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆడిట్ పరిశీలనలో ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ, సీబీఓ ఆడిటర్ వెంకట్, సీసీలు గోలి కొమరయ్య, టి.రమేష్, వివో ప్రతినిధులు హైమ, సునీత, నజీమా, వివోఏలు పద్మ, సుభద్ర, లలిత, స్రవంతి, విజయ, రాణి, కంప్యూటర్ ఆపరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయమైన మట్టి రోడ్డు మరమ్మత్తు

**బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త -మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో రైతులు పొలం పనులకు చెలుకలకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయం అయింది.రైతుల కోరిక మేరకు మట్టి పోయించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు నారాయణపురం బిజెపి మండల అధ్యక్షులు,రైతు బాంధవుడు సుర్వి రాజుగౌడ్.ఈ కార్యక్రమంలో విహెచ్పి మండల ఉపాధ్యక్షులు సుర్వి రవిగౌడ్,బిజెపి సీనియర్ నాయకులు సుర్వి క్రిష్ణ గౌడ్,ఓబిసిమోర్చా మండల ఉపాధ్యక్షులు సుర్వి లింగస్వామి గౌడ్,కిసాన్ మోర్చా మండల కార్యవర్గ సభ్యులు సుర్వి వెంకటేష్ గౌడ్,గ్రామ రైతులు,పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శివానంద ఆశ్రమానికి అనుబంధంగా ఉండేదివ్య జీవన సంఘం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - రాజపేట రిపోర్టర్ గజం శ్రవణ్

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శివానంద ఆశ్రమానికి అనుబంధంగా ఉండేదివ్య జీవన సంఘంను ఏర్పాటు చేయడానికి జనరల్ బాడి సమావేశంలో సభ్యులందరూ కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. దివ్యజీవన సంఘం గౌరవాధ్యక్షులుగా విష్ణు దేవానంద సరస్వతి , అధ్యక్షుడుగా బత్తిని కృష్ణ , ఉపాధ్యక్షులుగా ఇప్ప రాజాయ్య మరియు మహేశ్వరం దయాకర్ , ప్రధాన కార్యదర్శి తోట సత్యం , కోశాధికారిగా చెడదీపు సత్యనారాయణ , సహాయ కార్యదర్శిగా సామల భాస్కర్ ,బూరుగు సంతోష్ రెడ్డి , మరియు కార్యవర్గ సభ్యులుగా మార్గం సుధాకర్, చుక్కల రాము, కొంగరి పురుషోత్తం, బేతి శ్రీధర్, ఆరెల్ల చంద్రయ్య, కూరెళ్ళ బాలచారి, శ్రీశైలం వారిని ఎన్నుకున్నారు.

## చౌటుప్పల్‌లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ఆర్డీవో కు వినతి

**అందజేసిన వర్కింగ్ జర్నలిస్టులు**

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనీ చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించి,అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఇళ్ల స్థలాలను కూడా ఇప్పించాలని ఆర్డీవో శేఖర్ రెడ్డి,కి చౌటుప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దోనూరు రాంరెడ్డి, ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పత్రిక విలేఖలు, తదితరులు,పాల్గొన్నారు

## చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా జయోత్సవాల

టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

చేనేత జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంను చౌటుప్పల్ పట్టణంలోని పద్మశ్రీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖయఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమం గురించి అమలు చేసిన నేతన్నకు చేయూత, నేతన్న భీమా పథకాల గురించి వివరించారు. మునుగోడు నియోజకవర్గంలో చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లోని 4097 నేత కార్మికులకు 34.85 కోట్లను, నేతన్న బీమా పథకం కింద 1.30 కోట్లను సంవత్సర కాలంలో అందజేయడం జరిగిందని తెలిపినారు. అదేవిధంగా చేనేత రుణమాఫీ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## కాంగ్రెస్ గ్యారంటీల గారడీ 6అబద్ధాలు, 66మోసాలు

**420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి మోసం చేసిన కాంగ్రెస్**

**బీజేపీ నాయకులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీల గారడీ 6అబద్ధాలు, 66మోసాలు అని బీజేపీ నాయకులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆరోపించారు. మంగళవారం వరంగల్ నగరంలోని రత్న హెూటల్ వేదికగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ ఛార్జ్ షీట్ ను విడుదల చేసింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పాల్గొని మాట్లాడారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీల పేరుతో అనేక వాగ్దానాలు, సుమారు 420 హామీలు ఇచ్చి

తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వరంగల్ జిల్లా పాదయాత్ర ప్రముఖ్ రత్నం సతీష్ షా, వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ ప్రముఖ్ బన్న ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కంటెస్టెండ్ అభ్యర్థి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు జలగం రంజిత్, రాణా ప్రతాప్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


# మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమకారుడు శ్రీకాంత చారి..

**ఆ మహనీయుడు బలి దానంతోనే ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం..**

**నీలం మధు ముదిరాజ్..**

టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి:

మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మబలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.

# వ్యవసాయ మార్కెట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం నింపుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలోని వర్ధన్నపేట మార్కెట్ ప్రధాన కార్యాలయ ఆవరణలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా సన్న వరి ధాన్యం క్వింటాల్ కు రూ.500 బోనస్ ను మూడు రోజుల్లోనే నేరుగా రైతు ఖాతాలో జమ చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, మాట ప్రకారం క్వింటాకు రూ.500 రూపాయల బోనస్, మద్దతు ధర వస్తుందా లేదా అని ప్రతి ఒక్క రైతుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడమే కాక రూ.500ల బోనస్ అందజేస్తూ దేశంలోనే రికార్డ్ సృష్టించిందని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు దళారులును నమ్మి మోసపోకుండా మార్కెట్ లో ప్రభుత్వం నిర్ణయించిన విధివిధానాలను పాటిస్తూ మద్దతు ధర పొందాలన్నారు. అలాగే రైతులకు ఏ సమస్య ఉన్నా తన డయల్ యువర్ ఎమ్మెల్యే నంబర్ 8096107107 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేస్తే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, డైరెక్టర్లు కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర మైనారిటీ నాయకులు మహ్మద్ చోటు, నాయకులు పోశాల వెంకన్న గౌడ్, శ్రీపాద సతీష్, దాడి యాదగిరి, అక్బర్, పత్రి భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామానికి వైకుంఠ రథం వితరణ

**గ్రామపంచాయతీకి అందజేసిన మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

కొత్తపల్లి గ్రామానికి గ్రామ మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా వైకుంఠ రథం వితరణ చేశారు. మంగళవారం వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా లు ఉపాశి రాంబాయమ్మ, కౌడగాని సోమయ్యల జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని తయారు చేపించి గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా మరణించిన సమయంలో అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారని ఉపాశి రాంబాయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ రథం గ్రామపంచాయతీకి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వీరి సేవలను కొనియాడుతూ గ్రామ ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతూ అభినందించారు.

# విజయవంతంగా కొనసాగుతున్న విజయోత్సవాలు

**భువనగిరిలో నర్సింగ్ కాలేజీ, పారా మెడికల్ కాలేజీని పర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**పగిడిపల్లిలో 50 సీట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటు**

**దివ్యాంగులకు శారీరిక లోపమే కానీ మానసికంగా కాదు.**

**వారి కోసం ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుంది**

**అర్బన్ కాలనీలో స్ట్రామ్ డ్రైనేజ్ సిసి రోడ్ల నిర్మాణ శంకుస్థాపన**

**మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ చెక్కుల పంపిణీ**

**సీసీ కెమెరాల ప్రారంభోత్సవం పారిశుద్ధ్య కార్మికులకు పీపీఇ ల కిట్ల పంపిణీ**

**పారిశుధ్య పనులు చేస్తున్న మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్మన్, ప్రస్తుత చైర్మన్**

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి

కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు తొమ్మిది రోజుల ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తొమ్మిది రోజుల షెడ్యూల్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రభుత్వ శాఖలలో ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సింది గా ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే.. ఇందులో భాగంగా జిల్లా యంత్రాంగం తో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన విస్తృతంగా కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసు కెళ్లేందుకు ప్రజా పాలన విజయోత్సవాలను పకడ్బందీగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో దూసుకెళ్లేతున్నారు, ప్రభుత్వం నియమించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం పాల్గొన పోవడం విశేషం. ఈ మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక్కొక్క రోజు ఒకొక్క ప్రత్యేక కార్యక్రమాలలో సంబంధిత అధికారులతో పాల్గొంటున్నారు. చారిత్రాత్మక భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ పారాచేతపట్టి చెత్తను తట్టల్లో వేస్తే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ వివిధ వార్డులలో పడకేసిన పారిశుద్ధ్య వ్యర్థాలను శుభ్రం చేయటం డ్రైనేజీలలో కూరుకుపోయిన సిల్ట్ మట్టిని తీయడం విశేషం.. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తన నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో, వివిధ గ్రామాలలో పర్యటిస్తూ ప్రభుత్వ హాస్టల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలిస్తూ విద్యార్థులతో సహా పంక్తి భోజనాలలో పాల్గొనుచున్నారు. అంతేగాక రైతులకు చెరువులు కుంటలు నింపి సాగు నిరంపించేందుకు సంబంధిత అధికారులతో చర్చిస్తూ మల్లన్న సాగర్ నుండి బసవపురం బ్యారేజ్ కు చేరుకున్న నీటిని తన నియోజకవర్గంలోని అనేక చెరువులు, కుంటలను నింపేందుకు నీటిని విడుదల చేస్తున్నారు. వచ్చే సీజన్లో పంట దిగుబడిన పెంచేందుకు, భూగర్భ జిలాలను పెంచి ప్రజలకు, అన్నదాతలకు తాగునీరు సాగునీరు అందించేందుకు సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి ఆదేశాలు జారీ చేస్తున్నారు.. అంతేగాక భువనగిరి రాస కాలువ ల్యాండ్ అక్విజేషన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ ఈ ఈని ఆదేశించారు. కలెక్టరేట్లో నిర్వహించి న రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. అంతేగాక పట్టణ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భువనగిరి మెడికల్ కాలేజీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ విప్ పాలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్ రెడ్డితో ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోరుతూ భువనగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడంతో, సగటు పేదల ఆరోగ్యాలకు మేలు జరుగుతుందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నర్సింగ్ కాలేజీలో 60 మంది విద్యార్థులు చేరటం అభినందనీయ మన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. దివ్యాంగులు శారీరక లోపం ఉన్నారే తప్ప వారు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని కోరారు. అర్హులైన దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు బ్యాటరీ సైకిళ్లను అందజేయడం జరుగుతుందన్నారు దివ్యాం గుల ఉపాధి హామీ పథకం కింద వారి సామర్థ్యం బట్టి ఉ ద్యోగాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. కృత్రిమ అవయవాలను అందజేసేందుకు ప్రత్యేక క్యాంపులో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వారు వారు కలిగి ఉ న్న అంగవైకల్యం బట్టి వారికి కావాల్సిన పరికరాల కోసం వారి పేర్లను నమో చేసుకోవాలని కోరారు. దివ్యాంగుల కోసం నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. భువనగిరి పట్టణ పరిధిలోని అర్బన్ కాలనీలో ప్రమ్ డ్రైనేజ్, సీసీ రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళ సంఘాల కు బ్యాంకులు లింకేజి చెక్కులను పంపిణీ చేశారు, సీసీ కెమెరాల ను ప్రారంభించి పారిశుద్ధ్య కార్మికులకు పి పి ఈ కిట్లను పంపిణీ చేశారు. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 200 యూనిట్ల ఉచిత కరెంటు రూ.500లకే సిలిండర్లను అందజే స్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులకు అందజేస్తున్న భోజన నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. గృహాలు లేని నిరు పేదల కోసం ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించ నున్నదని భువనగిరి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమాలలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అధినేత కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య సిడిపివో లు ఏపీఏలు, దివ్యాంగుల అసోసియేషన్ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతన శెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేస్, భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వైద్యాధికారి మనోహర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పటోళ్ల రవీందర్ రెడ్డి, ఫ్యాకల్టీ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాదిగ జాతి ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలి

**మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్**

**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మాదిగ జాతి ఐక్యత, అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన కమిటీ కృషి చేయాలని మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవిందర్ సూచించారు. సోమవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీని రవిందర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ జిల్లా, మండల, గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా క్షేత్రస్థాయి నుండి అన్ని పార్టీలలో వివిధ సంఘాలలో ఉన్న మాదిగజాతిని ఒకే వేదిక మీదకి తీసుకువచ్చే విధంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర కమిటీలో వివిధ పార్టీల, సంఘాలను కలుపుకొని కమిటీలో భాగస్వాములను చేశామని తెలిపారు. మాస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా జన్ను రాములు మాస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు జన్ను రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్ సారయ్య, రాష్ట్ర కార్యదర్శులు మాతంగి లక్ష్మణ్, గాదే సుధాకర్, ప్రచార కార్యదర్శులు జన్ను నరసయ్య, గ్యార శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మారపెల్లి ఎల్లయ్య, ములుగు మైసయ్య, ఎడ్ల కుమార్, గౌరవ సలహాదారులు ఇమ్మడి విజయ్ పాల్, డాక్టర్ జిలుకర శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ సంవత్సరం పాటు పదవి కాలంలో ఉంటూ రాష్ట్రంలో ఉన్న జాతి ఐక్యత, అభివృద్ధి చేయడంలో కృషి చేయాలని కోరుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీకి రవిందర్ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# డిసెంబర్ 9న గొల్లకురుమల ప్రజాభవన్ ముట్టడి

**గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:

గొల్లకురుమలకు 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండోవిడుత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా డిసెంబర్ 09న ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. దీనిలో భాగంగాహనుమకొండ రామ్ నగర్ ప్రైవేటు హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్ అధ్యక్షత వహించగా సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షులు జిల్లా ప్రధాన కాడబోయిన లింగయ్య షెఫర్డ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వం హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడువాలని చూస్తుందని ఆరోపించారు. పథకంలో భాగంగా 80 వేల మంది మూడేండ్ల క్రితం లబ్దిదారుల వాటా కింద ఒక్కొక్కరు రూ.43,750 ల చొప్పున డీడీలు తీసి వేచి చూశారని, మూడేండ్లు దగ్గర పెట్టుకొని అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం వీరికి గొర్రెలివ్వకుండా డీడీల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉ ందని మండిపడ్డారు. అప్పులు చేసి వడ్డీలు కట్టుకుంటూ గొల్లకురురుమలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నా పట్టించుకునే నాదుడే లేదని అన్నారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని, రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్ గ్రేషియో ఇప్పడంలేదన్నారు. మహబూబ్ నగర్ లో ఉన్న దక్కనిజాతి గొర్రెల పరిశోధన కేంద్రం భూములు ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నేటికీ ప్రభుత్వానికి గొల్లకురుమల సంక్షేమం పట్ల ఒక స్పష్టమైన విధానం లేదని విమర్శించారు. ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరు. ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరని కలిసే అవకాశం ఇవ్వటం లేదన్నారు. శాఖకు శాశ్వత డైరెక్టర్, ఇతర అధికారులను నియమించడంలేదని, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారని విచారం వ్యక్తపరిచారు. మరోవైపు సంవత్సరం గడిచిందని ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుంది. ఇప్పటికే తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేల దృష్టికి, పశుసంవర్ధక శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి దృష్టికి, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని, అందుకే డిసెంబర్ 9న ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని కురుమ యాదవులు, గొర్రెల పెంపకందారుల అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ వి.రమేష్, బండారి నారాయణ, సమ్మయ్య, సాంబరాజు, పోటు రాజ్ కుమార్, పర్వతాలు, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 04-12-2024


## ఫోన్ పోతే సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని తక్షణమే సిఇఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సిఇఈఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఇఐఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్ సతీష్, హెూమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల రామ్ కిషన్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రాంకిషన్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ యాకుబ్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి ని కలిసి వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలలో ప్రధాన సమస్యలు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన జేపి ఎస్ లను రెగ్యులరైజేషన్ చేయుటకు, ఒపీస్ ల జీతాలు ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లించాలని, అర్హులైన ఓపిఎస్ ల ను జేపీఎస్ లగా కన్వర్షన్ చేయాలని, గ్రామ పంచాయతీలలో గత 15 నెలలుగా పెండింగ్లో ఉన్న చెక్కులను విడుదల చేయుటకు, గ్రామ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం తరపున నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తానని ఉద్యోగులుగా తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, పంచాయతీ కార్యదర్శుల జిల్లా కార్యదర్శి దయ్యాల సదానందం, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేట్ అధ్యక్షులు కల్లేపు సదానందం, టిఎన్జి ఓస్ జిల్లా నాయకులు రామకృష్ణ, గణేష్, పంచాయతీ కార్యదర్శులు సంఘ నాయకులు కిరణ్, రాజు, విజేందర్, వీరేష్, సురేష్, అనిల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగానికి అటవీ అనుమతులు

హైదరాబాద్ : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించిన అటవీ అనుమతులను కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ మంజూరు చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని కేంద్ర అటవీశాఖ అసిస్టెంట్ ఇన్ స్పెక్టర్ జనరల్ కైలాష్ భీమ్ రావ్ భవర్ లేఖ రూపంలో తెలిపినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ పంపిన లేఖలో రీజినల్ రింగ్ రోడ్డు (ఉత్తర భాగానికి) కు ప్రధాన సమస్యగా ఉన్న అటవీ భూములకు సంబంధించిన అనుమతులను ఇస్తూ ఇందుకు సంబంధించిన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అనుమతుల ప్రకారం మెదక్ జిల్లాలో 35.5882 హెక్టార్లు, సిద్ధిపేట జిల్లాలో 28.2544 హెక్టార్లు, యాదాద్రి -భువనగిరి జిల్లాలో 8.511 హెక్టార్లు మొత్తంగా మూడు జిల్లాల్లో కలిపి 72.3536 హెక్టార్ల అటవీ భూమిని భారత్‌మాల పరియోజన ఫేజ్-1 కింద ఎన్.హెచ్.ఏ.ఐ క్రింద పీఐయూ (ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్) గజ్వేల్, ప్రయోజనార్థం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి తెలిపారు. అందుకు సంబంధించిన వివిధ నిబంధనల అమలుకు అనుగుణంగా అటవీ అనుమతులు లోబడి భూసేకరణ చేస్తామని పర్యావరణ మంత్రిత్వ శాఖకు తెలిపినట్లు మంత్రి తెలిపారు. అటవీ అనుమతుల సమస్య తీరడంతో ఇక ఎన్.హెచ్.ఏ.ఐ వద్ద పెండింగ్ లో ఉన్న టెక్నికల్ అప్రూవల్ వస్తే వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు మార్గం సుగమమవుతుందని మంత్రి వివరించారు. ఇప్పటివరకు 90 శాతం భూసేకరణ పూర్తయ్యిందని, కొన్ని చిన్న చిన్న కోర్టు కేసుల భూములను త్వరలో పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటామని తెలిపిన మంత్రి ఇప్పుడు అటవీ అనుమతులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# సమిష్టి కృషి ఫలితమే ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

### 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల విధ్వంసంలోకి నెట్టబడిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ పాఠశాల విద్యార్థులతో వర్ధన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిల్లల తో మున్సిపల్ కార్యాలయం వరకు 2కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల అర్బన్ డే సందర్భంగా వర్ధన్నపేట టౌన్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కె రన్ లో మైనారిటీ పాఠశాల విద్యార్థులతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల కోసం 40శాతం డైట్ చార్జిలు పెంచిన గొప్ప సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలకు విద్యార్థుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయించా మన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు తన స్వంత నిధులతో కావాల్సిన కిట్లను అందిస్తామన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గత పదేళ్లలో విద్యార్థుల సంక్షేమం కోసం ఆలోచన కూడా చేయాలేదు, కాని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఏడాది కాలంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేళ్లలో లేని అభివృద్ధికి నిధులు తీసుకొస్తూ ప్రజలకు అండగా ఉంటున్న తనను ఒక్కడు కండ్లు బైర్లు కమ్మి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ గతంలో ఒకడు దోచుకునేందుకు వచ్చాడు, నేడు దాచుకునేందుకు వచ్చాడని మాట్లాడుతున్నా డని, ఖబర్దార్ బిడ్డ మాటలు మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, తహసీల్దార్ విజయ్ సాగర్, కౌన్సిలర్లు తుమ్మల రవిందర్, సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్య నారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, నాయకులు పోశాల వెంకన్న, పత్తి భాను ప్రసాద్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు చందర్, రాజు కుమార్, మైనారిటీ స్కూల్ ప్రిన్సిపాల్ వసుకుల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఓర్వలేకనే ప్రతిపక్షాల విమర్శలు

### నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. భీమ్గల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో రాక్షస పాలన అంతమై ప్రజాపాలన సంవత్సరకాలం పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల, అమరవీరుల త్యాగాలను చూసిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే గతంలో అధికారంలో ఉన్న కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అన్ని రంగాలను విచ్ఛిన్నం చేసి రాష్ట్ర పరిస్థితిని ఆగమ్యగోచరంగా మార్చారని ఆయన మండిపడ్డారు. కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు విపరీతంగా పెంచిన బస్సు చార్జీల నుంచి మహిళలకు విముక్తి చెందాలని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు. కెసిఆర్, మోడీ ఇద్దరు కలిసి 2014లో 410 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ను 1100 రూపాయలకు తీసుకువస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే వంట గ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకు అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా పేద ప్రజలకు ఆసుపత్రిలో వైద్యం కొరకు తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని గతంలో టిఆర్ఎస్ అపాహాస్యం చేస్తుంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐదు లక్షల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు పెంచారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 500 రూపాయల బోనాస్ ఇస్తామని చెప్పి ఈరోజు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ సన్న వడ్లకు బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. కానీ టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వదు అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా కొందరు రైతులు తమ వడ్లను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడం, వారి నష్టానికి టిఆర్ఎస్ నాయకులు కారణం కాద ఆని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏడు లక్షల కోట్ల అప్పుతో పాటు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్ వంటి బిల్లులను దాదాపు 70,000 కోట్ల రూపాయలను పెండింగ్లో పెట్టారని ఆరోపించారు. అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేస్తూనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. గతంలో జిల్లాలో ప్రశాంత్ రెడ్డి గాని, జీవన్ రెడ్డి గాని, కవిత గాని, గణేష్ గుప్తా గాని సీఎంఆర్ఓ అప్లికేషన్లు తీసుకున్నారు కానీ ఎవ్వరికీ చెక్కులు ఇవ్వలేదని, కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు 400 కోట్లు సీఎంఆర్ఫ్ కు మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంవత్సర కాలంలోనే 827 కోట్లు సీఎంఆర్ఫ్ కోసం మంజూరు చేశారన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై అమలు చేసిన సంక్షేమ పథకాలపై మేము చర్చకు సిద్ధంగా ఉన్నామని మరి ఎందుకు ప్రతిపక్షాలు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బహిరంగ చర్చకు రావడం లేదు అని సవాలు ఎందుకు స్వీకరించడం లేదు అని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీంగాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరే స్వామి, వేల్పూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగా ప్రసాద్, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, మాజీ ఎంపీపీ సురేందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్ర, గోపాల్ నాయక్, రాజు, కల్పన, అవినాష్, బోజగౌడ్, చరణ్, రాజేష్, నల్లూరి శ్రీను, సంతోషం, సురేష్, రమేష్, లింబద్రి, శంకర్, నితీష్, శివ క్రాంతి, కిసాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్, సైన్స్ ఫేర్‌కు ఎంపికైన ఏకశిల విద్యార్థులు

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

హనుమకొండ జిల్లా విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్ స్పైర్, సైన్స్ ఫేర్ పోటీలలో ఐనవోలు మండలం, ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్, సైన్స్ ఫేర్ పోటీలకు ఎంపికయ్యారని ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విజేతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణంలో గాలి ఎలా వ్యాపించి ఉందో, మనిషి నిజ జీవితంలో సైన్సు కూడా అలా ఉందని, ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ యుగమని, సైంటిఫిక్ కోణంలో విద్యనార్జించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం తేదీ 28 నుండి 30 నవంబర్ వరకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్, సైన్స్ ఫేర్ పోటీలలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి అనేక విభాగాలలో సుమారు ఐదు వందల ప్రాజెక్టులు పోటీ పడగా, రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ పోటీలకు ఎంపికైన ఏకశిల విద్యార్థిని కె.జెస్సి 8వ తరగతి ప్రదర్శించిన ఎ గ్లోవ్ ఫర్ వుమెన్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్, జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో 8వ తరగతికి చెందిన ఎన్.రీతిక సింపుల్ డ్రైనేజ్ సిస్టమ్ ప్రాజెక్ట్ తో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, 10వ తరగతికి చెందిన ఎ.సాయిరాం మ్యాతమెటికల్ మాడలింగ్ ప్రాజెక్ట్ తో జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో ద్వితీయ స్థానం సాధించారు. ప్రిన్సిపాల్ ఎండి బాబా ప్రసంగిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఆధునిక ప్రయోగశాలలు ఏర్పాటు చేసి, నిష్ణాతులైన అధ్యాపకులచే శాస్త్రీయ విధానాలని బోధింపచేస్తున్నామని, రాబోయే నవ భారతావనికి యువ సైంటిస్టులుగా తయారుచేయాలనే సంకల్పంతో ముందుకు వెల్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రవి కిరణ్, గైడ్ టీచర్స్ గుర్రం రమేష్, ఎస్.కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన బాలల కళోత్సవం

### నృత్య ప్రదర్శనలో మెరిసిన తులసి హిరెన్మ్రీ

### ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా మొదటి బహుమతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పటచటణ సిఈఆర్ క్లబ్‌లో జిల్లా నృత్య కళాకారుల అసోసియేషన్, టాలెంట్ నృత్య కళా నిలయం లు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల ప్రతిభా కళోత్సవాలు ఆద్యాంతం వీక్షకులను విశేషంగా అలరించాయి. చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ప్రత్యేక వేదిక గా ఈ పోటీలను రూపొందించారు. ప్రముఖ నృత్య గురువు సునర్కర్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై, చిన్నారుల ప్రతిభను అభినందించారు.

నృత్యంలో ప్రతిభ చూపించిన తులసి హిరెన్మ్రీ : శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఐదవ తరగతి విద్యార్థిని తులసి హిరెన్మ్రీ తనలోని నృత్య నైపుణ్యాన్ని ప్రవర్ధింపజేసింది. సాంప్రదాయ శిక్షణ లేకుండా, తన సొంత కృషితో రూపొందించిన కంపోజింగ్ స్టెప్పులతో ఆమె ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సినీమాటిక్ సాంగ్‌పై ఆమె చేసిన సోలో ప్రదర్శనలో ప్రతీ కదలిక సృజనాత్మకతను చాటింది.తులసి హిరెన్మ్రీ మొదటి బహుమతిని గెలుచుకొని, పట్టణ ఎస్ఐ రాజశేఖర్ చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం ఆమె విజయానికి మద్దతు అయ్యింది.

ప్రదర్శనలో విశిష్టత : ఈ కళోత్సవంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని, తమ సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రయత్నించారు. శాస్త్రీయ, జానపద, సినిమా నృత్యాలతో పాటు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు కూడా నిర్వహించారు. అయితే, తులసి హిరెన్మ్రీ ప్రదర్శన మిగతా అన్నింటినీ మించి ప్రత్యేకంగా నిలిచింది. పాటకు అనుగుణంగా ప్రతీ కదలికను సమన్వయంతో ప్రదర్శించిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.

పోటీలకు గుర్తింపు : ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖులను శాలువాల తో సత్కరించారు.చిన్నారుల ప్రతిభకు గుర్తింపుగా పోటీలో పాల్గొనిన వారికి అందరికి ప్రశంస పత్రాలు అందజేశారు. అలాగే కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

నృత్య కళకు ప్రోత్సాహం : ఈ కళోత్సవం చిన్నారుల సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా, వారి భవిష్యత్తుకు మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. తులసి హిరెన్మ్రీ వంటి ప్రతిభావంతులైన చిన్నారులను ప్రోత్సహించడం, నృత్య కళ రంగంలో వారికి మరింత మార్గదర్శనం కలిగించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066